


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 218, పేజీలు - 09

గురువారం, నవంబర్ 9, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## హంగ్ వస్తే ఎవరితో ఎవరు.?

**- డిసెంబర్ 3 తర్వాత మిత్రులెవరు - శత్రువులెవరు.?**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. పోలింగ్ కు పట్టుమని మూడు వారాలు కూడా లేవు. పార్టీలన్నీ పూర్తి స్థాయిలో బరిలోకి దిగాయి. హెూరాహెూరీ ప్రచారం చేస్తున్నాయి. కానీ ఫలితాలు ఎలా వస్తే ఎలా స్పందించాలన్న దానిపై ముందుగానే అన్ని రాజకీయ పార్టీలు ప్లాన్ బీ రెడీ చేసుకుంటాయి. అదీ తేడా కొడితే ఏం చేయాలన్నదానిపై ప్లాన్ సీ కూడా రెడీ చేసుకుంటాయి. ఇప్పటికిప్పుడు తెలంగాణలో ఉన్న పరిస్థితుల్లో హంగ్ ను తోసిపుచ్చలేమని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. అందుకే ఎన్నికల ఫలితాల తర్వాత నిజంగా హంగ్ వస్తే ప్రతిష్టంభన ఏర్పడే అవకాశం లేదు. ఓ రెండు పార్టీలు కలిసి ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి. ఆ రెండు పార్టీలు ఏమిటన్నది ఇప్పుడు కీలకం. బీఆర్ఎస్ పార్టీ ఏ జాతీయ పార్టీతో కలుస్తుందన్నదే చర్చనీయాంశం. ఎందుకంటే రెండు జాతీయ పార్టీలు కలవవు. బీఆర్ఎస్‌తో ఓ జాతీయ పార్టీ మాత్రమే కలవాల్సి ఉంటుంది.

### బీఆర్ఎస్‌కు మ్యాజిక్ మార్క్ 60 అక్కర్లేదు 53 వస్తే చాలు

తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. సాధారణ మెజార్టీ రావాలంటే 60 అసెంబ్లీ స్థానాలు సాధించాల్సి ఉంటుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితికి ప్రత్యేకమైన అడ్వాంటేజ్ ఉంది. ఆ పార్టీకి 60 సీట్ల అక్కర్లేదు. 53 సీట్లు సాధిస్తే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. ఎందుకంటే మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌కు ఏకపక్షంగా మద్దతు పలుకుతుంది. తర్వాత ఏమైనా పాలనలో జోక్యం చేసుకుంటుందేమో కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయంలో ఎలాంటి షరతులు పెట్టదు. రెండు పార్టీల మధ్య ఆ అవగాహన ఉంటుంది. ఎలా చూసినా మజ్లిస్ కు ఆరు నుంచి ఏడు స్థానాలు ఖాయం. నాంపల్లి సిట్టింగ్ స్థానంలో కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తోంది. అక్కడ ఫలితం తారుమారైతే ఆరు స్థానాలు ఖాయం. బీఆర్ఎస్‌కు తగ్గే సీట్లు ఈ వీటితో సరిపోతే పంచాయతీనే ఉండదు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణలో మరోసారి అధికారానికి దూరం అవుతాయి. అంటే హంగ్ వస్తే బీఆర్ఎస్ - మజ్లిస్ కలిసేందుకు మొదటి చాయిస్ ఉంది. అయితే ఈ కూటమికి కొన్ని షరతులు వర్తిస్తాయి. అందులో మొదటికి బీఆర్ఎస్ కనీసం 53 లేదా 54 సీట్లు సాధించాల్సి ఉంటుంది.

### మజ్లిస్ మద్దతు చాలకపోతే బీఆర్ఎస్ చాయిస్ ఏ పార్టీ.?

మజ్లిస్ మద్దతు కూడా సరిపోనంత తక్కువగా బీఆర్ఎస్‌కు సీట్లు వస్తే ఆ పార్టీకి జాతీయ పార్టీల్లో ఒకదానిని ఎంచుకునే చాయిస్ ఉంది. కాంగ్రెస్ , బీజేపీ పార్టీలతో చర్చలు జరపడానికి అవకాశం ఉంది. అయితే ఎవరు బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తారన్నది కీలకం. మజ్లిస్‌ను

6లో ▶

## మూడోసారి ప్రధాని అవుతా

**- భారత ఎకానమీని నంబర్ 3 స్థానానికి తీసుకెళ్తా**



**భోపాల్ (ప్రశ్న న్యూస్)** మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దమో ప్రాంతంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఆయన మూడోసారి తాను ప్రధాని అవుతానంటూ ధీమా వ్యక్తం చేశారు. అంతే కాదు. మళ్లీ ప్రధాని అయిన తరవాత దేశ ఆర్థిక వ్యవస్థని ప్రపంచంలోనే అగ్రస్థానానికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. 2014 తరవాత భారత్ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని గుర్తు చేశారు. ప్రతి రంగంలోనూ భారత్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందని అన్నారు ప్రధాని మోదీ. చంద్రయాన్-3 ప్రాజెక్ట్ ద్వారా వేరే ఏ దేశమూ సాధించని లక్ష్యాన్ని సాధించగలిగామని కొనియాడారు. భారత్ జీ20 సదస్సుకి నేతృత్వం వహించడాన్నీ ప్రపంచ దేశాలు ప్రశంసించాయని వెల్లడించారు. అటు భారత క్రీడాకారులు కూడా సరికొత్త

6లో ▶

## గ్రేటర్ "చేతికి" చిక్కేనా.?

- గట్టి ప్రయత్నంలో కాంగ్రెస్ - గ్రేటర్ లో పుర్వ వైభవం సంతరించుకునేనా
- మెజారీ స్థానాలను సాదించే దిశలో కాంగ్రెస్ అడుగులు
- ఓల్డ్ సిటీ లో కనీసం రెండు స్థానాల్లో గెలవాలనే లక్ష్యంతో హస్తం పార్టీ
- బలమైన నాయకులను రంగంలో దింపి గెలుపు లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాదులో పూర్వవైభవానికి కాంగ్రెస్ తహతహలాడుతోంది. కారు స్పీడ్ కు అడ్డుకట్ట వేసే ప్రత్యేక వ్యూహాలతో ముందుకు సాగుతోంది. మెజారిటీ స్థానాలను దక్కించుకునేందుకు గట్టిగానే ప్రయత్నిస్తోంది. బలమైన అభ్యర్థులను బరిలో దించడం ద్వారా గట్టి పోటీనే ఇస్తోంది. చివరిసారిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2009లో గ్రేటర్ లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. ఇప్పుడు మరోసారి అదే ప్రయత్నంలో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ అన్ని పార్టీలకు దాదాపు సమాన ప్రాతినిధ్యం ఉంటూ వస్తోంది. అయితే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణంగా దెబ్బతింది. 2014 తెలంగాణ ఆవిర్భావం తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానాన్ని కూడా కైవసం చేసుకోలేకపోయింది. అప్పట్లో ఎన్నికల బరిలోకి దిగిన దానం నాగేందర్,



6లో ▶

## ఒక్కో సభకు 2కోట్లు.?

**- బీఆర్ఎస్ అభ్యర్థులకు కేసీఆర్ సభల టెన్షన్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ దూసుకుపోతుంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది. ఇప్పటికే రెండు దఫాలుగా అధికారాన్ని కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీ మళ్లీ మూడోసారి విజయం సాధించి అధికారంలోకి రావడానికి సీఎం కేసీఆర్ పక్కా ప్లాన్ తో ముందుకు వెళుతున్నారు. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ వరుసగా పర్యటనలు చేస్తున్న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలలో పాల్గొంటూ ప్రజల మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. సుడిగాలి పర్యటనలు చేస్తున్న కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించటమే ప్రధాన అజెండాగా పనిచేస్తున్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ వరుసగా నియోజకవర్గాల్లో పర్యటించి ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటున్న క్రమంలో పార్టీ అభ్యర్థులు తీవ్ర


6లో ▶

## జగన్ అక్రమాస్తుల కేసుల్లో కీలక మలుపు

**- తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ**

**- తెలంగాణ హైకోర్టులో మాజీ ఎంపీ పిల్ - ముఖ్యమంత్రి జగన్‌కు నోటీసులు జారీ**

**- పిల్‌కు గ్రీన్ సిగ్నల్.. నంబర్ కేటాయింపు**



**హైదరాబాద్ / అమరావతి (ప్రశ్న న్యూస్)** 2024 అసెంబ్లీ ఎన్నికల్లోపు జగన్ అక్రమాస్తుల కేసులను తేల్చేలా ఆదేశాలివ్వాలని తెలంగాణ హైకోర్టులో హరిరామ జోగయ్య దాఖలు చేసిన పిటిషన్ నువిచారణకు స్వీకరించారు. ప్రజాప్రయోజన వ్యాజ్యం కింద స్వీకరించేందుకు గతంలో రిజిస్ట్రి అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో చీఫ్ జస్టిస్ ధర్మానసం ముందు ప్రస్తావించారు. సీజే జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్ వి శ్రావణ్ కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. పిల్ గా పరిగణించేందుకు రిజిస్ట్రీ పేర్కొన్న అభ్యంతరాలపై విచారణ జరిగింది. జోగయ్య తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా

6లో ▶

## ఎవరేం చేశారో ఆలోచించాలి విపక్షాల మాయలో పడొద్దు

**- ఆసిఫాబాద్ సభలో కేసీఆర్**




**ఆసిఫాబాద్ (ప్రశ్న న్యూస్)** వచ్చే ఏడాది మార్చి తర్వాత ప్రతి రేషన్ కార్డుదారుడికి సన్నబియ్యం సరఫరా చేస్తామని తెలంగాణ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.బుధవారంనాడు ఆసిఫాబాద్ లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో తెలంగాణ సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసమన్నారు. తెలంగాణ ఏర్పాటు కావడంతోనే ఆసిఫాబాద్ జిల్లాను ఏర్పాటు చేసుకున్నామన్నారు. జల్ జంగల్, జమీన్ నినాదంతో పోరాడిన కుమురం భీం పేరును జిల్లాకు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్షాల మాయలో పడొద్దని ఆయన ప్రజలను కోరారు. ఎన్నికల సమయంలో వచ్చే నేతలు, పార్టీలు చెప్పే మాటలను నమ్మొద్దన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలకు ఏం చేశాయో బేరీజు వేసుకోవాలని ఆయన సూచించారు. రైతులకు, పేదలకు ఏ ప్రభుత్వంలో మంచి జరిగిందో ఆలోచించాలన్నారు. ఆసిఫాబాద్ లో మెడికల్ కాలేజీ వస్తుందని ఎవరైనా ఊహించారా అని కేసీఆర్ ప్రశ్నించారు. ఎన్నికలు వస్తాయి పోతాయి.. కానీ, ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలవాల్సిన అవసరం ఉందన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి వెనుక పార్టీల చరిత్రలను గమనించి ఓటేయాలని కేసీఆర్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమన్నారు.

6లో ▶

## కృష్ణా జలాలపై సుప్రీంకోర్టులో వాదనలు

**- కేసు 29కి వాయిదా**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కృష్ణా జలాల పంపిణీ విషయంలో ఏపీ వేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు 29కి వాయిదా వేసింది. కృష్ణా జిల్లాల పంపిణీలో కేంద్రం తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఏపీ వేసిన పిటిషన్‌పై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అసలు ఆ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని తెలంగాణ తరుపున వాదించిన సి.ఎస్.వైద్యనాథన్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఎప్పటి నుంచో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నెలకొన్న కృష్ణా జలాల వివాదంపై స్పందించిన

6లో ▶

## చంద్రబాబు క్వాష్ పిటిషన్లో సుప్రీం తీర్పుపై సస్పెన్స్

**- నేడు వెలువడే ఛాన్స్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్, రిమాండ్ ను క్వాష్ చేయాలని కోరుతూ టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో తీర్పుపై ఉత్కంఠ పెరుగుతోంది. ఈ కేసులో గత నెలలోనే వాదనలు పూర్తి కావడంతో తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు ఇప్పుడు దాన్ని వెలువరించేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబుపై నమోదైన అన్ని కేసులకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందా లేదా అన్న దానికి ఈ తీర్పు సమాధానం కాబోతోంది. చంద్రబాబుపై

6లో ▶

## పీకేలు వచ్చినా, డీకేలు వచ్చినా మా ఏకే-47 కేసీఆర్‌ను ఏం చేయలేరు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నామినేషన్ల పర్వం జోరందుకుంది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలన్ని దూకుడు పెంచాయి. బీఆర్ఎస్ పార్టీని ఓడించి ఈసారి ఎలాగైన అధికారం చేపట్టాలన్న కసితో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున రాహుల్, ప్రియాంక, ఖర్గేతో పాటు కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ప్రచారం నిర్వహించారు. ఇటు బీజేపీ తరపున ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులు కూడా రంగంలోకి దిగగా కమలంతో దోస్తీ కట్టిన పవన్ కళ్యాణ్ కూడా రంగంలో

6లో ▶

## అందుకే పదేళ్లు తెలంగాణలో పోటీకి దూరంగా ఉన్నాం

**- అభ్యర్థులకు బీఫామ్‌లు అందించిన పవన్ కల్యాణ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో కలిసి పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం బీఫాంలు అందించారు. బీజేపీతో పొత్తులో భాగంగా జనసేనకు 8 సీట్లు కేటాయించిన

6లో ▶

# ఔరేక్ దక్కా గాంధీ పక్క బిఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి గాంధీ
- నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్యే గాంధీ







**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా ఆరేకపూడి గాంధీ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం వివేకానంద నగర్ లోని తన నివాసం నుండి భారీ డప్పు చప్పుళ్ళు,బ్యాండ్ మేళ హొరుతో పెద్ద ఎత్తున బైక్,కారు ర్యాలీగా బయలుదేరి దారిలోని హైదర్ నగర్ లోని విజయదుర్గ మైసమ్మ టెంపుల్ లో ప్రత్యేక పూజలు చేశారు. అటు నుండి ర్యాలీగా వచ్చి శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్ లోని తుల్జాభవానీ టెంపుల్ వద్దకు చేరుకుని ఆనవాయితీగా అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అక్కడి నుండి జోనల్ కార్యాలయానికి చేరుకుని కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవీ,చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలతో కలిసి రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా బీఆర్ ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని,ప్రజా ఆశీర్వాదం,వారి దీవెనలతో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. గడిచిన 9ఏళ్ల కాలంలో రూ. 9వేల కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రతీ కాలనీలో మౌలిక వసతులు కల్పించామని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించాబోతుందని ఆరేకపూడి గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆరేకపూడి శ్యామలదేవీ నామినేషన్. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆరేకపూడి గాంధీ భార్య శ్యామలదేవీ తన నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.

## ఆవుల రాజి రెడ్డి నామినేషన్ కు భారీగా తగిలిన కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న శ్రీ ఆవుల రాజిరెడ్డి కి మద్దతుగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ భారీగా తరలి వెళ్లారు కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ రామ్ రెడ్డి పోతిరెడ్డిపల్లి సర్పంచ్ తారా సింగ్. ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెల్లి అనిల్ కుమార్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోవర్ధన్. పట్లూరి అనిల్ కుమార్. మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి. మండల మైనార్టీసెల అధ్యక్షులు సయ్యద్ అక్రం. మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం. మాజీ సర్పంచ్ బద్యా నాయక్. రాంపూర్ మాజీ సర్పంచ్ వెంకటేశం. మండలం సీనియర్ పార్టీ నాయకులు జోగిపేట విట్టల్ గౌడ్. బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కంగారి రవీందర్ గౌడ్. కొంగోడు పిఎసిఎస్ వై చైర్మన్ గంపల లక్ష్మీనారాయణ. కొంగోడు పిఎసిఎస్ మాజీ చైర్మన్ లక్ష్మణ్ పటేల్. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నవీన్. కిష్టాపూర్ విద్యా కమిటీ చైర్మన్ పెద్ద శ్రీశైలం. అంబేద్కర్ యువజన సంఘం మాజీ ప్రెసిడెంట్ అరికెల మహేందర్. మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నామినేషన్ తరలి వెళ్లడం జరిగింది.

# కాంగ్రెస్ లో చేరికల జోరు..!!

- బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు హస్తం బాట..
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొంగులేటి.





**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలతో మొదలు నియోజకవర్గ రాజకీయం రసవత్తరంగా మారింది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పార్టీలు ప్రచార హొరును పెంచుతున్నాయి. నియోజకవర్గ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీలన్నీ పావులు కదుపుతూ ప్రణాళికను సిద్ధం చేసుకొగా. కాంగ్రెస్, విజయం కోసం సై అంటుంది. అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుడడంతో కాంగ్రెస్ పార్టీలో చేరికల కోలహాలం మొదలైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి వలసల పర్వం కొనసాగుతోంది. ఇప్పుడు ప్రధానంగా అందరూ కాంగ్రెస్ వైపే మొగ్గుచూపుతున్నారు. ఈ తరుణంలో బిఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తాగులుతున్నాయి. జూలూరుపాడు మండల కేంద్రంలో మంగళవారం ఆర్కె ఫంక్షన్ హాల్ నందు బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 500 వందల మంది మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరకలు జరిగాయి పార్టీల్లో చేరినవారు ఎంపీటీసీలు ఇద్దరు పాపకొల్లు స్వాతి, నర్సాపురం విజయ రాణి, సర్పంచులు ఐదుగురు గుల్లరేవు బోడ కైక, అన్నారుపాడు బానోతు పద్మ, సాదావత్ నరేష్, బేతలపాడు రాందాస్, వినోబానగర్ భూక్య పద్మ, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నున్న రంగారావు, శివాలయం దేవాలయ కమిటీ చైర్మన్ కొదమూరు కోటేశ్వరరావు, కొమ్మినేని పాండురంగారావు, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు ధర్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పనితీ వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు గుగులోతు చంటి, మండల ఉపాధ్యక్షుడు ఎస్కే మైబు, మాజీ మండల అధ్యక్షుడు చౌడం నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, రామిశెట్టి రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడుగుల నాగరాజు, తోట శీను, రామిశెట్టి వీరయ్య, భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, బొర్రా రాజశేఖర్, లేళ్ళ వెంకటరెడ్డి, మండల నాకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేస్తున్న గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు. ఈరోజు చేగుంటమండలం లోని కర్నాల్ పల్లి గ్రామంలో గ్రామ పెద్దలు మరియు గ్రామ యువకులు కార్యకర్తలు వృద్దులు మరియు గ్రామంలోని ఓటర్లతో కలిసి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామములోని ఓటర్లకు భారత రాష్ట్ర సమితి మ్యానిఫెస్టోని గురించి కెసిఆర్ పథకాలను గురించి వృద్దులకు వివరించడంతో పాటు కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలోని ఓటర్లను వృద్దులను అభ్యర్థించడం జరిగింది. ఈరోజు భారత దేశంలో ఏ రాష్ట్రంలో జరిగినటువంటి అభివృద్ధి మన తెలంగాణ రాష్ట్రంలో జరిగిందని రైతులు, వృద్దులు, వికలాంగులు వితంతువుల గురించి ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావని. మళ్లీ మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ని చేసుకోవాలి కర్నాల్ పల్లి నుండి దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతోని అసెంబ్లీ కి పంపించే బాధ్యత రైతులు, యువత, మహిళా, వృద్దులు అందరి పైన ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వృద్దులకు దశలవారీగా 5000 పెన్షన్ ని కేసీఆర్ ప్రభుత్వం అందిస్తుందని, బిఆర్ఎస్ పార్టీ కొత్త మేనిఫెస్టోలోని అంశాలను గురించి, ప్రభుత్వం గత 9 సంవత్సరాల పాలనలో అందించిన పథకాలను గురించి ఓటర్లకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంటఇన్చార్జి వెంకట నరసింహారెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్, జిల్లానాయకులురంగయ్య రాజిరెడ్డి, సీనియర్ నాయకుడు రాజగోపాల్. స్థానికసర్పంచ్ సంతోష్ రెడ్డి,ఎల్లమ్మ టెంపుల్ చైర్మన్ రాములుగౌడ్, సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్, కొటారి అశోక్, వడ్డేపల్లితిరుమలనర్సింలు, నెల్లూరు, కుమ్మరి శ్రీనివాస్, జింక శ్రీనివాస్,మాజీ సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ బాలిరెడ్డి, ఉపసర్పంచ్ఊరడియాదగిరి. మైపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, లచ్చయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బాలశివ, లోకేష్ రెడ్డి, దుర్గాప్రసాద్, నవీన్ రెడ్డి, చింతాకుల పోచయ్య, పెద్దకురుమ శ్రీశైలం, సోషల్ మీడియా నవీన్, శేఖర్, బిఆర్ఎస్ పెద్ద ఎత్తున కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి సంక్షేమం సేవ నా ప్రధాన ఎజెండా

**బీసీ బిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిల్చున్నా**
**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్**





మంథని( ప్రశ్న న్యూస్ ) ఈ మట్టిలో పెరిగిన బిడ్డగా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టమధూకర్ స్పష్టం చేశారు. మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి, మామూలు కుటుంబంలో పుట్టిన బీసీబిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నానని అన్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులుపెట్టాలంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. తొమ్మిదేండ్లుగా మంథని నియోజకవర్గాన్ని తన కుటుంబంగా బావించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. సబ్బండ వర్గాల అభివృద్దే తన లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అన్నారు. బీసీ బిడ్డగా నాలుగోసారి ఎమ్మెల్యే అభ్యర్తిగా బరిలో నిల్చున్నానని, ప్రజలు ఆశీర్వదించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టోలో పొందుపర్చిన ప్రతి పథకం గొప్పవని, కేసీఆర్ బీమా, ఫించన్ల పెంపు, సౌభాగ్యలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ. 3వేలు, ఇలా ఇంకా అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని, ఈ పథకాలతో పాటు తన సొంతంగా సేవలు అందిస్తామన్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది పేద బిడ్డలు ఉన్నత చదువులు చదువుకునే ఆరాటం ఉన్నా అవకాశం లేక చదువుకు దూరం అవుతున్నారని, అలాంటి వారికి హైదరాబాద్లో రెండు హస్టల్లు ఏర్పాటు చేసి పైసా ఖర్చు లేకుండా పై చదువులు చదివించే బాధ్యత తీసుకుంటానన్నారు. అంతేకాకుండా ఆడబిడ్డలకు గతంలో సామూహిక వివాహలు జరిపించినట్లుగానే మంథని, కాటారంలలో ఆడబిడ్డకు మేనమామనై వివాహం జరిపిస్తానన్నారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వేయి కోట్లు ప్రకటించారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వేయికోట్లతో మంథని రూపు రేఖలు మార్చుతానన్నారు. గిరిజనులు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో గిరిజనుల సంక్షేమం కోసం ఐటీడీఏ ఏర్పాటు చేయిస్తానని, మంథని మండలం ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణంతో పాటు అనేక సమస్యలు తీర్చుతానని ఆయన అన్నారు. బీసీ బిడ్డగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలు ఆలోచన చేసి ఆదరించాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదన్నారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఈ ప్రాంత అభివృద్ధిని పేదోళ్లకు తనవంతుగా సేవ చేసి చూపించానని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలు సైతం బీసీ బిడ్డను కాపాడుకోవాలని బారీగా తరలివచ్చి ఒక మంచి సందేశం ఇచ్చారని, అంచనాకు మంచి ప్రజలు తరలిరావడం ఆనందంగా ఉందన్నారు.

## జిల్లాలో విస్తృత వాహనాల తనిఖీలు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )జిల్లా ఎస్పి రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ ల్లో భాగంగా ఈ రోజు కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సై మహమ్మద్ గౌస్ తన సిబ్బందితో రాంపూర్ వద్ద స్విఫ్ట్ డిజైర్ కార్ నెంబర్ %ూ 15 జు=% 0222 ని తనిఖీ చేయగా అందులో 19,800/- రూపాయల విలువ గల 18 లీటర్ల లిక్కర్ బాటిల్లను అలాగే పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ పరిది కోలపల్లి టోల్ ప్లాజా వద్ద ఆదారాలు లేని2,14000/- , 60,000/- మరియు 54,000 మొత్తం 3,47,800/- పట్టుకుని కేసు నమోదు చేయడమైనది తెలిపారు .

## మంథని ప్రాంతనికి కాంగ్రెస్, బి ఆర్ స్ పార్టీ లు చేసిన అభివృద్ధి శూన్యం.

**సునీల్ రెడ్డి గారిని భారీ మెజారిటీ తో గెలిపించండి**
**మంథనిని అభివృద్ధి చేసి చూపిస్తాం.**
**కార్యకర్తలు సైనికులగా పోరాటం చేయండి మంథని లో విజయం మనదే**
**బీజేపీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి**
**పోల్సాని మురళీధర్ రావు**





మంథని (ప్రశ్నన్యూస్ ) పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు అధ్యక్షతన బీజేపీ మంథని నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశకి ముఖ్య అతిధులుగా బీజేపీ మధ్యప్రదేశ్ ఇంచార్జ్ పోల్సాని మురళిదర్ రావ్, కర్ణాటక ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్ మైసూర్ ఎమ్మెల్సీ శశిల్ జి నామోషి, మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్, మంథని ప్రభారీ అనిల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బి ఆర్ఎస్ పార్టీ మంథని ప్రాంతానికి చేసిన అభివృద్ధి శూన్యం, నీతి నిజాయితీ గల మన బిజెపి అభ్యర్థి చందుపట్ల సునీల్ రెడ్డి ఒక అవకాశం ఇచ్చి మంథని లో బిజెపిని గెలిపిస్తే మంథని తలరాత మారుస్తాడని, బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లు కుటుంబ పార్టీలు బిజెపి పార్టీ నమ్ముకున్న కార్యకర్తలకు మేలు చేస్తుంది, కార్యకర్తలు సైనికుల్లా ఈ నెల రోజులు పనిచేసి మంథని లో మన అభ్యర్థి సునీల్ రెడ్డి గెలిపించాలని, ఈ ప్రాంతంలో ఒక హాస్పిటల్, ఒక పరిశ్రమ, మెడికల్ కాలేజ్ తీసుకురాని అసమర్థ నాయకులను మళ్లీ ఎందుకు గెలిపించాలి, నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు , బడుగు బలహీన వర్గాలకు అందుతాయి, కానీ కెసిఆర్ ప్రభుత్వ పథకాలు కేవలం కార్యకర్తలకు మాత్రమే చెందుతున్నాయి, కాంగ్రెస్ ప్రభుత్వం దేశ మొత్తంలో ఎన్నో స్కాంలకు నిలయంగా మారిపోయింది

ప్రధాని నరేంద్ర మోడీ దేశని ప్రపంచానికి మార్గదర్శకంగా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ వెంకటేష్ గౌడ్, మంథని అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతికుమార్, మంథని టౌన్ ప్రెసిడెంట్ బూడిద తిరుపతి పాల్గొన్నారు.

## మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథనినియోజకవర్గంలోని రచ్చపల్లిగ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో దుద్దిల్ల శ్రీధర్ బాబు భారీ మెజారిటీతో గెలవాలని పూజలూ చేసి... అనంతరం గ్రామంలో ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో కాంగ్రెస్ మానిఫెస్టోలో ని ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి వెళ్లిపోయి వారి మనసుల్లో నిలవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే ఈ ఆర్ గ్యారంటీలు రెండు లక్షల రైతు రుణమాఫీ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో పాటు లక్ష రూపాయలుతులం బంగారము వెంటనే అమలు చేస్తామని శ్రీధర్ బాబు ప్రజలకుతెలియజేసినారు

# బిఆర్ఎస్ అభ్యర్థి

## అరికెపూడి గాంధీ నామినేషన్ దాఖలు




హైదరాబాద్ బ్యూరో (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద నియోజకవర్గం ఏడు లక్షల పైచిలుకుఅత్యధిక ఓటు బ్యాంకు గల శేర్లింగంపల్లి నియోజకవర్గానికి అధికార పార్టీ ప్రస్తుత శాసనసభ్యులు గాంధీ ఎంత అట్టహాసంగా మంగళవారం 11 గంటలకునామినేషన్ దాఖలు చేశారు. నేటి ఉదయం లింగంపల్లి తుల్జా భవాని అమ్మవారు దేవాలయంలో పూజలు కొనసాగించిన తర్వాత భారీ ర్యాలీగా లింగంపల్లి నుండి గచ్చిబౌలి వైపు వచ్చి జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలోతన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలను శేర్లింగంపల్లికి తీసుకురావడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో కూడా తనను భారీ మెజారిటీతో గెలిపించిన ఎడల మరింత ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ కాలన ప్రవేశపెట్టి దళిత బంధు బీసీ బందు వంటి కార్యక్రమాలను అనేకంగా చేపట్టారని అంచేత ప్రజలు ఆయన వైపే మగ్గుచూపుతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఇక ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రాగం నాగేంద్ర యాదవ్ అమిత్ పటేల్ మంజుల రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### స్వతంత్ర అభ్యర్థిగా అరికెపూడిశ్యామలాదేవి నామినేషన్ దాఖలు




హైదరాబాద్ బ్యూరో (ప్రజా న్యూస్) శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ సతీమణి అరికెపూడి శ్యామల దేవి మంగళవారం తన నామినేషన్ స్వతంత్ర అభ్యర్థిగా దాఖలు చేశారు. భర్త బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు వేయగా భార్య స్వతంత్ర అభ్యర్థిగా దాఖలు చేయడం చర్చనీయాంసంగా అయింది. ఎన్నికల పరిశీలన భాగంగా ఇలా నామినేషన్ దాఖలు చేసి ఉండొచ్చని భావిస్తున్నారు.

# బిజెపి అభ్యర్థిగా

## నామినేషన్ దాఖలు చేసిన భోగ శ్రావణి



జగిత్యాల(ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా తన నామినేషన్ ను దాఖలు చేశారు. జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ లో గల తమ నివాసం నుంచి భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులతో కలిసి జగిత్యాల పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో ముందుగా విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా కొత్త బస్టాండ్ వరకు వచ్చారు. అక్కడ నిజామాబాద్ ఎంపీ, కోరుట్ల బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ తో కలిసి కొత్త బస్టాండ్ నుంచి టవర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రజలను అభ్యర్థించారు. అనంతరం జగిత్యాల బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణీ మాట్లాడుతూ రోజులు, వ్యక్తులు, విధానాలు మారుతున్నాయని, ప్రజలు కూడా జగిత్యాలలో మార్పును కోరుకుంటున్నారని అన్నారు. ఆ మార్పు బీజేపీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం తన ముఖ్య అనుచరులు, వందలాది మంది కార్యకర్తలతో కలిసి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, మల్కాజ్గిరి ఎంపీ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ రేవంత్ రెడ్డి కొలన్ శ్రీనివాస్ రెడ్డికి అదేవిధంగా పార్టీలో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టపడి పనిచేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా తగిన గుర్తింపును ఇచ్చి, తగిన పదవులతో సముచిత స్థానం కల్పిస్తుందని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొలన్ హన్మంత్ రెడ్డి గెలుపు కోసం తమ శాయశక్తులా కృషి చేస్తామని, త్వరలో జరగబోయే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, ఎంపీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సమక్షంలో

## బిఆర్ఎస్‌లో చేరిన నిజాంపేట్ టీడీపీ నాయకులు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో గల కే.జి.ఆర్ కన్వెన్షన్ హాల్‌నందు బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద్‌ల సమక్షంలో నిజాంపేట్ టీడీపీ అధ్యక్షులు అనిల్ కరుటూరితో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తొమ్మిదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అందిస్తూ నియోజకవర్గాన్ని అగ్రపథాన నిలిపామన్నారు. రానున్న రోజుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం, ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధిపరుస్తామన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో ప్రగతి నగర్ టీడీపీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, సీనియర్ నాయకులు కిరణ్ తలసాని, తెలుగు యువత అధ్యక్షులు దిలీప్ వర్మ, టీడీపీ యూత్ సెక్రటరీ గంగాధర్, 7, 13, 10వ డివిజన్‌ల కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల సురేష్ యాదవ్, ఆశ నర్సింగ్ రావు, 33వ డివిజన్ సీనియర్ నాయకురాలు బాల నర్సమ్మలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు మేకల వెంకటేష్, సురేష్ రెడ్డి, రవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, బాలాజీ నాయక్, చిట్ల దివాకర్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, జగదీష్ యాదవ్, రాము, డివిజన్ అధ్యక్షులు ముత్యాలు, బిక్షపతి, అశోక్, శ్రీకర్ గుప్త, కార్యనిర్వాహక కార్యదర్శి సాంబశివ రెడ్డి, కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి సీపీఐ సంపూర్ణ మద్దతు

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఎస్. బోస్




**కాప్రా( ప్రశ్న న్యూస్)** నిశబ్ధ విప్లవంతో కారు టైరు పంక్చర్ ఖాయమని, ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటామని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఎస్. బోస్ పిలుపునిచ్చారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు, అనంతరం సీపీఐ, కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా అభివాదం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, ఈ ఎన్నికలు అవినీతికి, అభివృద్ధి కి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా ప్రజలు ఇప్పటికే సమాధానం చెప్పడానికి ఓటు అనే ఆయుధంతో సిద్ధంగా ఉన్నారని ఉద్ఘాటించారు. ప్రజా ఉద్యమాల మాటున గద్దెనెక్కిన బీఆర్ఎస్ ప్రజా ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందినట్లు వారు ధ్వజమెత్తారు. కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు, యువజనులు అన్ని వర్గాల వారు బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుకు విసిగిపోయారని వారు అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల తో బీఆర్ఎస్ ఇంటికి పోవడం కాయమని, భారత కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డికి సీపీఐ ఉప్పల్ నియోజకవర్గం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఎన్నికల ప్రచారంలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు స్పష్టంచేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శ్రేణులు నాకు మద్దతు తెలపడం మరింత ఉత్సహాన్ని రెట్టింపు చేసిందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న అన్ని సమస్యలపై నిర్దిష్టమైన విధానాల ద్వారా పరిష్కరిస్తానని, అందుకే ఈ ఎన్నికలలో ప్రజలు తనకు అవకాశం కల్పించాలని వారు అభ్యర్థించారు. ఈ సమావేశంలో సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాఘవరెడ్డి, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్,సీపీఐ కాప్రా పట్టణ కార్యదర్శి లక్ష్మీ నారాయణ,సీపీఐ నియోజకవర్గ నేతలు మల్లేష్,నర్సింహా, భిక్షపతి , నర్సింగరావు,బాబు రావు, మిరియాల సాయిలు,కృపాకర్, పరమేష్, సాయిలు, రజిని, ఎఐఎస్ఎఫ్ నేతలు మహేష్, రాకేష్, దుర్గా ప్రసాద్, సద్దాం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

### : మేకల సారంగపాణి



అడ్డగుట్ట (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ ని భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణి అన్నారు. ఈ మేరకు సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్ట డివిజన్ లో మేకల సారంగపాణి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడ్డగుట్ట లోని తుకారం గేట్, వడ్డెర బస్తీ, బుద్ధ నగర్, ఇందిరా గాంధీ బొమ్మ తదితర ప్రాంతాల్లో బీజేపీ నాయకుల తో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ కి ప్రజలు పట్టడం కట్టడం ఖాయం అని సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి ధీమా వ్యక్తం చేశారు. అడ్డగుట్ట ప్రజలు అందరూ బీజేపీ పార్టీ వైపే చూస్తున్నారని అన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న పద్మారావు అడ్డగుట్ట లో ఏమి అభివృద్ధి చేసాడో చెప్పాలని అన్నారు. ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి ఒక్కటి కూడా పద్మారావు గౌడ్ నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి, రాము వర్మ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్స్ జోరు,

# స్వతంత్ర అభ్యర్థుల బేజారు.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సార్వత్రిక ఎన్నికల్లో తొలి ఘట్టం మొదలైంది. నామినేషన్ దాఖలు చేయడంలో అభ్యర్థులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కొందరు ముందస్తుగా నామినేషన్లు దాఖలు చేస్తుంటే మరికొందరు అన్ని సరిచూసుకొని చివరిగా నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. బుధవారం రోజున నామినేషన్ల సంఖ్య పెరిగినట్లు రిటర్నింగ్ అధికారులు స్పష్టం చేశారు. ఒక్కొక్క అభ్యర్థి ఒకటి అంతకు పైచిలుకు నామినేషన్లను సమర్పించగా, చివరి రోజున బీఫాంలో సమర్పించే అవకాశం ఉంది. కొద్దిమంది నేతలు నామినేషన్ ఫామ్ తో పాటు బీఫామ్ కూడా సమర్పించి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోయేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. కంటోన్మెంట్,సికింద్రాబాద్, కూకట్పల్లి,శేర్లింగంపల్లి పలు కేంద్రాల్లో అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈ రోజు తొమ్మిదవతారీఖు బాగుందని ముహూర్తం ఖరారు చేస్తున్నట్లు సమాచారం. వారి పార్టీ కార్యాలయాల నుంచి భారీగా జనసమోహంతో ర్యాలీగా వెళ్లినామినేషన్ల దాఖలు చేయడానికి సన్నాహాలు ఏర్పాటు చేసుకున్నారు.

1. అభ్యర్థి పేరు: మర్రి శశిధర్ రెడ్డి, పార్టీ పేరు: బిజెపి 2. అభ్యర్థి పేరు: సి. సుజాత, పార్టీ పేరు: జై మహా భారత్ పార్టీ. 3. అభ్యర్థి పేరు: కోట నీలిమ, పార్టీ పేరు: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. 4: అభ్యర్థి పేరు: చెక్కల కాంచనమాల, పార్టీ పేరు: బీఆర్ఎస్5) అభ్యర్థి పేరు: జాజులా భాస్కర్ పార్టీ: శ్రమజీవి పార్టీ 6) అభ్యర్థి పేరు: గైని లాస్య నందిత పార్టీ: భారత రాష్ట్ర సమితి 7) అభ్యర్థి పేరు: బి కిరణ్ కుమార్ పార్టీ: స్వతంత్రం అభ్యర్థి. 8)అభ్యర్థి పేరు. ఆదం సంతోష్. పార్టీ పేరు: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. సికింద్రాబాద్.

# సికింద్రాబాద్ బిజెపి రెబల్ అభ్యర్థిగా బండపల్లి సతీష్

### టికెట్ కేటాయింపులో అన్యాయం జరిగిందని అవేదన



సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ అసెంబ్లీ స్థానం నుండి బిజెపి రెబల్ అభ్యర్థిగా పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి సతీష్ కుమార్ పోటీ చేయనున్నట్లు చెప్పారు. పదేళ్లుగా పార్టీ కోసం పని చేసిన తనను కాదని మరో వ్యక్తికి టికెట్ కేటాయించడం బాధాకరం అన్నారు.
ఈ మేరకు సీతాఫల్మండిలోని తన పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండపల్లి సతీష్ మాట్లాడుతూ.. పార్టీ విలువలను పక్కనపెట్టి, పదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన తనను కాదని పలు పార్టీలు మారిన మేకల సారంగపాణికి టికెట్ కేటాయించారని మండిపడ్డారు. నియోజకవర్గంలో పదేళ్లుగా నిస్వార్థంతో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని చెప్పారు. పార్టీనే నమ్ముకొని పార్టీలోని ఉండి పనిచేశాను అని తెలిపారు. కోవిడ్ సమయంలో కూడా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అనేక సేవా, స్వచ్ఛంద కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. జీహెచ్ఎంసి ఎన్నికలలో తనకి అన్యాయమే జరిగిందన్నారు. సర్వే ఫలితాల ఆధారంగా టికెట్ కేటాయింపు జరుగుతుందని నమ్మించి, అధిష్టానం పది పార్టీలు మారిన వ్యక్తికి, ఒక్క శాతం ప్రజల మద్దతు కూడా లేని వ్యక్తికి టికెట్ ఎలా కేటాయించారని ప్రశ్నించారు. తనను, తనను నమ్ముకొని పార్టీలో ఉన్నవారికి అనేక అవమానాలు జరిగినప్పటికీ, సహనాన్ని ఎప్పుడు కోల్పోలేదని అన్నారు. ఏ ఒక్క పార్టీలో కూడా స్థిరంగా లేని వ్యక్తికి సికింద్రాబాద్ లో గెలిచే సీటును ఇచ్చి పోగొట్టుకోవడం పట్ల ప్రజలు, బీజేపీ నేతలంతా విస్మయం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పార్టీలోని నేతలంతా మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధమయ్యారన్నారు. రెబల్ అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గెలిచిన వెంటనే మోడీ, అమిత్ షా లకు తన విజయాన్ని అంకితం చేస్తానని స్పష్టం చేశారు.

## కాప్రా డివిజన్ బూత్ కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేసిన ఎన్నికల ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి



కాప్రా ( ప్రశ్న న్యూస్) కాప్రా డివిజన్, మల్లా రెడ్డి గార్డెన్ లో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్ రెడ్డి బూత్ స్థాయి కార్యకర్తలకు, క్లస్టర్ ఇంఛార్జిలకు, గడప గడప కు బిఆర్ఎస్ పార్టీ మానిఫెస్టో ను ఎలా తీసుకెళ్లాలి, గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఏ విధంగా అవగాహన కల్పించాలి, అలాగే కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయితే రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకోబోతున్న కార్యక్రమాల గురించి ఓటర్లకు స్పష్టంగా వివరించాలని బూత్ కమిటీ సభ్యులకు క్లుప్తంగా తెలిపారు. మన ముందున్న ఈ కొన్ని రోజులకు సంబంధించి పకడ్బందీ ప్రణాళికతో ప్రజల ముందుకు వెళ్ళి, భారీ ఎత్తున ప్రచారం చేసి ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి ని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత బూత్ కమిటీ సభ్యులదేనని, దానికి అనుగునంగా, సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్, డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, బైరి నవీన్ గౌడ్ మరియు ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అల్లాపూర్లో ఆత్మీయ సమ్మేళనలో ఎమ్మెల్యే మాధవరం

**- 60 ఏళ్ల పాపాన్ని కడిగాం**

**9 డివిజన్లు అభివృద్ధి చేశాం**

**- ట్రాఫిక్ సమస్య తీర్చా, తాగునీరు**

**అందించాం.ఎమ్మెల్యే కృష్ణారావు**

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కూకట్ పల్లి నియోజకవర్గం లో ఉన్న తొమ్మిది డివిజన్లను అభివృద్ధి చేసిన విషయం అందరికి తెలిసిందే అంటున్నారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే 45 రోజులపాటు అసెంబ్లీ సెగ్మెంట్ లో పాదయాత్ర చేసి మిగిలిన సమస్యలు యుద్ధప్రాతిపదికన అధికారులతో సమీక్ష నిర్వహించి అక్కడిక్కడే పరిష్కరించనాంటు గుర్తు చేశారు.గత పదిరోజుల నుంచి నియోజకవర్గంలో 9డివిజన్లో సమావేశాలు ఏర్పాటు చేసి బూతు స్థాయి కార్యకర్తల సమావేశంలో అభివృద్ధి పై చర్చించారు.నిన్న అల్లాపూర్ డివిజన్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్యాండ్ మేళం మధ్యలో విచ్చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.అలాగే గతంలో ఓట్ల కోసం నేతలుఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీలో రాష్ట్రస్థాయి నాయకులు ఇప్పటికే ఈ సమ్మేళనాల నిర్వహించి ఓట్లను సొమ్ము చేసుకునే ప్రయత్నం చేశారు. తాజాగా కూకట్పల్లి ఎమ్మెల్యే టిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు కూడా అదే బాటలు నడుస్తున్నారు. అల్లాపూర్ లో పలువురు కమ్యూనిటీ వాళ్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి అభివృద్ధి పై వివరించారు.ఈ సందర్భంగా అల్లాపూర్ డివిజన్ ఒకప్పుడు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ పదేళ్లల్లో ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో రోడ్లను ప్రతి గల్లీలో అద్దంలా



రోడ్లు వేసుకున్నట్లు గుర్తు చేశారు. ఇంటింటికి మంచినీరు ..24 గంటలు విద్యుత్ సౌకర్యం ఇప్పించామని ఈసందర్భంగా స్పష్టం చేశారు.ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు కైతలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మించి సమస్యకు చెక్ పెట్టినట్లు వివరించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్, బిజెపి ఏనాడు ప్రజల సమస్యలు పట్టించుకోలేదని ఆరోపించారు.. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాన్ని మరో పార్టీలో చేతుల్లో పెట్టి ఆగం చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, పదేళ్ల కాలంలో జరిగిన విప్లవాత్మక మార్పులు ప్రజలు గమనించాలని కోరారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### బోయిని పల్లి డివిజన్ లో ముద్దం ప్రచారం..

### ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్

అస్మత్ పెట్ ఆంజనేయస్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ,తర్వాత పాదయాత్ర నిర్వహించారు. అస్మత్ పెట్ హనుమాన్



టెంపుల్ నుండి గౌడ బస్తి మాల బస్తి అబ్రార్ నగర్ కాజా బై లైన్ పీకే కాలనీ ఇంటింటికి తిరిగి అభివృద్ధి పనులను వివరించారు. మాధవరం కృష్ణారావును మూడోసారి ముచ్చటగా గెలిపించాలని ఓటర్లను కోరినారు..ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు బిఆర్ఎస్ సినియర్ ఉద్యమకారులు ఏనుగుల తిరుపతి, కంటోన్మెంట్ నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఏజాజ్ భాయ్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ భాయ్ జనరల్ సెక్రటరీ మేకలా హరినాథ్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు లలిత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, నియోజకవర్గం కార్మిక విభాగం కార్యదర్శి కుర్మా పోచయ్య, అయిలీ, బోయిన్పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కనకరాజు , బోయిన్పల్లి మార్కెట్ మాజీ సభ్యులు మర్రి బాల్ రాజ్ ,మహిళా నాయకురాలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డి కి బ్రహ్మరథం పడుతున్న చర్లపల్లి ఓటర్లు



నాచారం(ప్రశ్న న్యూస్) చర్లపల్లి డివిజన్, ఈసీ నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో, ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ సైన్యంతో కలిసి



గడపగడపకు తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఏ కాలనీకి వెళ్లినా, ఓటర్ల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. మహిళా ఓటర్లు అయితే మంగళ నీరాజనాలు పడుతూ, వీర తిలకాలు దిద్ది విజయోస్తు అంటు దీవిస్తున్నారు. ఓటర్ల దీవెనలతో ఉత్సాహంగా ముందుకు సాగుతున్న బండారి లక్ష్మారెడ్డికి దారి పొడవునా టపాసులు పేలుస్తూ, దప్పు చప్పుళ్లతో, జై కేసీఆర్, జై బిఎల్ఆర్ నినాదాలు చేస్తూ, మేనిఫెస్టో ప్లకార్డుల ప్రదర్శిస్తూ చర్లపల్లి ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారు.ఈ సందర్భంగా తనకు మద్దతు తెలుపుతున్న ఓటర్లకు బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూచర్లపల్లి డివిజన్ బాధ్యత తనదేనని హామీనిచ్చారు.ఎవ్వరి ఏ సమస్య వచ్చినా నేరుగా నన్నే కలవండి, నేనే నేరుగా మీ సమస్య పరిష్కరిస్తా అంటూ భరోసా ఇచ్చారు.అధికారంలో లేకుండానే, నాకు టికెట్ రాగానే, ఉప్పల్ నియోజకవర్గ ప్రజల అవసరార్థం 100 పడకల ఆసుపత్రి తీసుకొచ్చానన్నారు.మీరు దీవించి అధికారం ఇస్తే మీ ఇంటి బిడ్డలాగా మీకు అన్నివిధాలుగా సేవ చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందేలా కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్, బిజెపి పార్టీలు చెప్పే అమలుకాని హామీలు నమ్మి మోసపోయి గోసపడొద్దంటూ, తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని, భరోసా ఇచ్చే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి ఇష్టపడుతూ, కాంగ్రెస్ పార్టీని వీడి బియారెస్ పార్టీలోచేరుతున్నారన్నారు.ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధిలో తెలంగాణలోనే నెంబర్ వన్ స్థానంలో నిలవాలంటే మీరందరూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో బియారెస్ పార్టీని గెలిపియ్యాలని కోరారు.ఈ ప్రచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దప్పు గిరి, బాల్ రెడ్డి, ప్రభు గౌడ్, మహేష్ గౌడ్, సత్తి రెడ్డి, రాజేష్ వంశరాజ్, ఎంకిరాళ్ల నర్సింహా, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మారెడ్డికి లక్ష మెజార్టీ కాయం

**: మంత్రి హరీష్ రావు**

**ప్రజా ప్రజా సేవ చేయడంలో**

**లక్ష్మారెడ్డికి సాటి లేరు**

**సంక్షేమ పథకాలను అందించడంలో**

**కేసీఆర్ కి సాటి లేరు**

**సారు కారు సర్కారు మళ్లీ రావాలి**

**నాచారం (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్, వియన్ఆర్ గార్డెన్స్ లో బిఆర్ఎస్ ఉప్పల్ నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి కి మద్దతుగా మహిళ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వైద్య,ఆరోగ్య మరియు ఆర్థిక శాఖ మంత్రివర్యులు హరీష్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపుర్ రాజు, ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి,ఎన్నికల ఇంచార్జీ రావుల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, పార్టీ మహిళా కార్యకర్తలు దాదాపు 5000 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ నాడు ఉప్పల్ నియోజకవర్గం మహిళలు పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.ఆనాడు ఉస్మానియా యూనివర్సిటీ లో తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాటి మంత్రులను నిలదీశారు.ఇవాళ కారు గుర్తుకు ఓటు వేస్తాం అని భారీ సంఖ్యలో వచ్చి మద్దతు తెలుపుతున్నారు.ఉప్పల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసుకున్నాము.మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసుకున్నాము.మన ప్రభుత్వం సహకారంతో ఉప్పల్ స్కైవే ఏర్పాటు చేసుకున్నాము.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళులూ నిర్మించుకున్నాం గడిచిన 10 సంవత్సరాల కాలంలో మన ఉప్పల్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టాము.రాబోయే ఎన్నికల్లో కూడా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో బండారి లక్ష్మా రెడ్డి ని గెలిపించాలి. అభివృద్ధిని కొనసాగించాలి అని కోరుతున్న

### ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ

ఇవాళ మహిళ సమ్మేళనికి వచ్చిన మహిళలకు కృతజ్ఞతలు గడిచిన 10 సంవత్సరాల కాలములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇక్కడ చేపట్టడం జరిగింది,దేశంలో ఎక్కడ లేనివిధంగా ఇవాళ రాష్ట్రంలో మహిళ సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తోంది.న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, బీడీ కార్మికులకు పెన్షన్, ఒంటరి మహిళలకు పెన్షన్ ఇస్తున్న ఏకైక



ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం మహిళలకు మా ట్రస్ట్ ద్వారా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నాం.కేసీఆర్ భరోసా తో ఇవాళ రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం, కేసీఆర్ భరోసాతో ప్రతి ఇంటికి భీమా, పెన్షన్ పెంపు, గ్యాస్ 400 లకె ఇస్తున్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ మీరందరూ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్న.

### మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ

అక్క చెల్లెళ్లు కొంత ఆలోచన చేయాలి. కేసీఆర్ వచ్చాక ఏంచేశారు.కాంగ్రెస్ ఏం చేసిందో ఆలోచన చేయాలి,
పొద్దున లేస్తే మంచి నీళ్లకు ఇబ్బందులు ఎలా ఉండెనో గుర్తు చేసుకోవాలి.ఆనాడు మంచి నీళ్ళ కోసం ఎన్ని ఇబ్బందులు పడ్డారో కానీ ఇవాళ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటింటికి నీళు ఇస్తున్నారు.ఆనాడు మహిళలు బిందలతో ఎక్కడో ఉన్న బోరు బావుల దగ్గరకు వెళ్లి నీళ్లు తెచ్చే వారు కానీ ఇప్పుడు మీ ఇంట్లోకె నీళ్లు వస్తున్నాయి.మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటింటికి మంచి నీళ్ళు ఇచ్చారు. ఇవాళ ఇదే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కాఫీ కొట్టి హర్ ఘర్ కా జల్ అని పథకం పెట్టారు.మనం ఇచ్చే మిషన్ భగీరథ పథకంను కేంద్ర ప్రభుత్వం స్వయంగా కొనియాడారు.అప్పట్లో నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనేవాళ్ళు కానీ ఇప్పుడు నేను పోత బిడ్డ సర్కార్ దవాఖానకు అంటున్నారు.మీ బస్తి లోనే మీ సుస్థిని బస్తి దవాఖానలో నయం చేసినం ఉప్పల్ నియోజకవర్గంలో 100 పడకల హాస్పిటల్ మంజూరు చేశాం.ఇప్పటికే ఇక్కడ అనేక బస్తి దవాఖానలు వచ్చాయి. లక్ష్మా రెడ్డిని గెలిపిస్తే మరిన్ని బస్తి దవాఖానలు వస్తాయి. మునపటి లాగా వైద్య రంగం ఉందా పిల్లలు పుడితే ఇంటి దగ్గర దించే వరకు కూడా మనదే బాధ్యత కేసీఆర్ కిట్ ఇచ్చారు మన కేసీఆర్ ఆడబిడ్డకు అండగా మన కేసీఆర్ నిలిచారు.ఆడబిడ్డకు మేనమామ లాగా కల్యాణ లక్ష్మీ తెచ్చారు.మొదట 50 వేలు ఇచ్చారు.తరువాత75 వేలు ఇప్పుడు100116 ఇస్తున్నారు. కడుపులో బిడ్డ పడ్డప్పుడు నుండి బిడ్డ పెళ్లి అయ్యే వరకు మన ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది.పిల్లల చదువు కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు. పిల్లల విదేశీ విద్య కోసం విదేశీ విద్య పథకం పెట్టారు.కేసీఆర్ వచ్చాక హైదరాబాద్ లో ఒక్క పేకాట క్లబ్ లేదు



అన్ని క్లోజ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ వస్తే మళ్ళీ ఈ పేకాట క్లబ్ వస్తాయి అవి వస్తే మళ్ళీ మహిళల పుస్తెలు అమ్ముడే అంటే కాంగ్రెస్ గెలుచుడు వద్దు ఈ పేకాట క్లబ్ ల గబ్బు వద్దు.కేసీఅర్ చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించారు.మొదట పెన్షన్ 1000 రూపాయలు ఉండే తరువాత రెండు వేలు చేశారు ఇప్పుడు 5 వేలు చేస్తాం అంటున్నారు. మన ముఖ్యమంత్రి

### మాట తప్పని ముఖ్యమంత్రి కేసీఆర్..

ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ పథకం పెట్టిన మహిళల పేరుతోనే పెట్టారు.గృహ లక్ష్మీ, కల్యాణ లక్ష్మీ, ఇప్పుడు సౌభాగ్య లక్ష్మీ పెట్టారు.ఈ సారి కారు ఓటు వేసి గెలిపించండి ప్రతి రేషన్ కార్డు ఉన్నవారికి రేషన్ షాప్ లలో సన్న బియ్యం ఇస్తాం అని మన ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పాడు,30 నాడు కారుకు ఓటు గుద్దుర్రి తరువాత సన్న బియ్యం పట్టుర్రి సంవత్సరం కు 113000 రూపాయల పథకాలతోపాటు గ్యాస్ సిలిండర్ 400 కె ఇస్తాం బీజేపీ వాళ్ళు మహిళల గోస పుచ్చుకుంటుంది. అందుకే మన ముఖ్యమంత్రి 400 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారు.
చెప్పుడు మాటలు విని బీజేపీ,కాంగ్రెస్ ఓటు వేసుడు అవసరమా నమ్మకానికి మారు మన కేసీఆర్ కర్ణాటక లో ఇవాళ కరెంట్ కటకటలు గ్యారెంటీ లు లేవు పాడు లెవు అలాంటి కాంగ్రెస్ మనకు అవసరమా,

### ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాక కరువు లేదు....కర్ఫ్యూ లేదు

ఆనాడు కాంగ్రెస్ అయంలో కర్ఫ్యూ లు కరవులు.రాజస్థాన్ లో ఇవాళ మహిళలకు రక్షణ లేదు.అలాంటి కాంగ్రెస్ పార్టీ మనకు ఎందుకు.షిటీం లు పెట్టి ఇక్కడ ప్రతి మహిళకు రక్షణ కల్పించారు.కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా అనే పథకం ఇవాళ పెట్టుకున్నము. ప్రతి కుటుంబానికి ఈ 5 లక్షల ఆర్థిక భరోసా ఇస్తుంది,రైతు భీమాతో ఎన్నో కుటుంబాలకు ఆసరా అయ్యాయి ఇవాళ కేసీఆర్ భీమా తో కూడా ప్రతి కుటుంబానికి ఆసరా అవుతుంది.లక్ష్మా రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్న
కారు గుర్తుకు ఓటు వేసి మల్లోక్కసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఆశీర్వదించాలి అని అన్నారు.

**బీఆర్ఎస్, బీజేపీ మధ్యే**


# ముషీరాబాద్ బిగ్ ఫైట్

**అధికార పార్టీ అభ్యర్థిగా పోటీలో ముఠా గోపాల్**

**కమలం నుంచి రేసులోకు వచ్చిన పూస రాజు**



ముషీరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) సెంట్రల్ హైదరాబాద్ పరిధిలోని కీలకమైన ముషీరాబాద్ నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. ఈ మేరకు ఇప్పటికే అధికార పార్టీ తరఫున ముఠా గోపాల్ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. తాజాగా కాషాయ పార్టీ టిక్కెట్ దక్కించుకున్న పూస రాజు, ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.



### కమలం, గులాబీ మధ్యే తుది సమరం..

ముషీరాబాద్ నియోజకవర్గంలో గులాబీ, కమలం గుర్తుల మధ్యే అసలు సిసలైన పోటీ ఉంటుందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ బరిలో దిగనున్నారు. అయితే కాంగ్రెస్ తరఫున ఆశించిన మేర లీడర్ షిప్ లేక ఆ పార్టీ సతమతమవుతోంది. ద్వితీయ శ్రేణి నేతలు కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలో చిక్కుకుపోతున్నట్లు జోరుగా చర్చ సాగుతోంది. ఈ మేరకు ముషీరాబాద్ గడ్డ మీద బీఆర్ఎస్, బీజేపీ మధ్యే తుది పోరు ఉండనున్నట్లు సమాచారం.

# అరూరికి ఎదురుగాలి..

**వరంగల్** అరూరి రమేష్ తెలంగాణలోనే అత్యంత మెజారిటీతో గెలుపొందిన నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారు. వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ఇప్పటికే రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచిన అరూరి ఈ సారి కూడా గెలిచి హ్యాట్రిక్ సాధించేందకు తన వ్యూహాలకు పదును పెట్టారు. అయితే అరూరి హ్యాట్రిక్ సాధిస్తాడా..? హ్యాట్రిక్ ఆశలకు గండి పడబోతోందా...? బీఆర్ఎస్‌కు వర్ధన్నపేట ప్రజలు బ్రహ్మరథం పడతారా..? ఈ సారి ఓటమిని చూపిస్తారా..? బీఆర్ఎస్‌లోని అంతర్గత కుమ్ములాటలు వర్ధన్నపేట ఎన్నికపై ప్రభావం చూపనుందా..? వర్ధన్నపేట నియోజకవర్గానికి ప్రత్యేక రాజకీయ చరిత్ర ఉంది. 1957 నుంచి 2004 వరకు జనరల్ నియోజకవర్గంగా ఉన్న వర్ధన్నపేట నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2009 ఎన్నికల నుంచి ఎస్సీ రిజర్వుడు స్థానంగా మారింది. జనరల్‌గా ఉన్నప్పుడు ఈ నియోజకవర్గం నుంచి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఒక్కరే ఇప్పటి వరకు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచారు. పునర్విభజన అనంతరం ఎస్సీకి రిజర్వ్ కావడంతో 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా కొండేటి శ్రీధర్ గెలిచారు. తర్వాతి ఎన్నికలు 2009, 2014లో టీఆర్ఎస్ అభ్యర్థిగా అరూరి రమేశ్ గెలుపొందారు. ఈ సారికూడా గెలుపొంది హ్యాట్రిక్ సాధించి ఎర్రబెల్లి దయాకర్‌రావు రికార్డును సమం చేయాలనుకుంటున్నారు.అరూరి రమేశ్ 2009లో ప్రజారాజ్యం పార్టీతో తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి ఆ పార్టీ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత టీఆర్ఎస్‌లో చేరి 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వర్ధన్నపేట నుంచి పోటి చేసి గెలుపొందారు. 2018 జరిగిన ఎన్నికల్లోనూ గెలుపొంది, 2022 నుంచి బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.మూడో సారి కూడా బీఆర్ఎస్ నుంచి టికెట్ సాధించుకున్న తరుణంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని కొంత మంది బీఆర్ఎస్ నేతలు అరూరి రమేష్‌కు వ్యతిరేకంగా సమావేశాలు పెట్టి, అరూరికి టికెట్ ఇవ్వొద్దని బహిరంగంగానే డిమాండ్ చేశారు. వర్ధన్నపేటలో ఎమ్మెల్యే రమేష్ ఒంటెద్దు పోకడతో తాము విసిగి పోయామని, కార్యకర్తలకు, నాయకులను పట్టించుకున్నా పాపాన పోలేదని వారు మీడియా ముఖంగా ఎమ్మెల్యేపై తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల్లో అరూరి రమేష్‌కే టికెట్ కేటాయించారు. అసంతృప్తులను బుజ్జగించింది బీఆర్ఎస్ అధిష్టానం.

**వినయ్ భాస్కర్ గెలుపు కోరుతూ**

# ఇంటింటి ప్రచారం

**వరంగల్** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ గెలుపు కోసం కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.

పశ్చిమ నియోజకవర్గంలోని 6, 7, 31, 50, 51, 60 డివిజన్లో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు పారిశ్రేణులతో కలసి ఆయన డివిజన్లోని ప్రతి ఇంటికి వెళ్లి తెలంగాణ ప్రభుత్వం అమలు జరుపుతున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమమే ఏజెండాగా పని చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారని ఆయన అన్నారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా కావలసినంత అభివృద్ధి జరుగుతుందని ఈ ఎన్నికలలో ప్రజలు వినయ్ భాస్కర్ కు ఓటేసి గెలిపిస్తారన్న విశ్వాసాన్ని సుందర్ రావ్ యాదవ్ వ్యక్తం చేశారు. తనకు కేటాయించిన ఆరు డివిజన్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీ విధానాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని కూడా చైర్మన్ అన్నారు. తన డివిజన్లో మెజారిటీ ఓట్లను పొందటం ఖాయమన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి,బిజెపి అభ్యర్థి రావు పద్మ తో ప్రజలకు ఎలాంటి లాభం ఉండదని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు పట్ల ప్రజలుసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో దాస్యం వినయ్ భాస్కర్ ఎన్నో రకాలైన అభివృద్ధి కార్యక్రమాలను పట్టణ ప్రజల సంక్షేమం కోసం చేపట్టి నిర్వహించారని ఆయన అన్నారు.ప్రచారంలో ఆయన వెంట ఆయా డివిజన్ లా నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతిని హతమార్చిన తల్లి, అన్న

**అనంతపురం** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం కోటంక గ్రామంలో కోమల(17) అనే యువతి ని కుటుంబసభ్యులే హతమార్చారు. చావుకు ప్రేమ వ్యవహారమే కారణం అని తెలుస్తోంది . యువతిని చితకబాది గొంతుకు చున్నితో బిగించి తల్లి,అన్న హత్య చేసారు. యువతిని చంపిన తర్వాత నిందితులు పోలీస్ స్టేషన్ లో లొంగిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యోగుల,పెన్షనర్లకు

# భరోసా నిచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**జగిత్యాల** ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల,రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేది బీ.ఆర్.ఎస్.ప్రభుత్వమేనని,దేశంలో అన్ని రాష్ట్రాల్లో కెల్లా అత్యధిక పీఅర్ సి.43 శాతం ఇచ్చిందన్న విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ గుర్తు చేశారు.జిల్లా కేంద్రంలో పెన్షనర్స్,రిటైర్డ్ ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళనం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంజయ్ కుమార్ వారి సమస్యలను పరిష్కరిస్తామని చెబుతూ మూడోసారి ముఖ్యమంత్రి గా కె సీ.అర్ పగ్గాలు చేపట్టేందుకు తనను రెండో సారి ఎమ్మెల్యే గా గెలిపించాలని రిటైర్డు ఉద్యోగులను,పెన్షనర్స్ ను అభ్యర్థించారు. పెన్షనర్స్ ,రిటైర్డ్ ఉద్యోగులు తనకు సంఘీభావం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రములోని ఉద్యోగుల, ఉపాధ్యాయుల,పెన్షనర్ల పక్షపాతిగా బీఆర్ఎస్ సర్కారే నిలిచిందన్నారు.వీ.ఆర్.ఏ.లను ,వీ ఆర్వోలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ను గమని0చాలన్నారు. జగిత్యాలలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవన్లో ఆడిటోరియం నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయగా నిర్మిస్తున్నారని చెప్పారు. వివిధ బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ కులాల సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేశామని, జిల్లాకు మెడికల్ కాలేజీ,మాతా శిశు ఆస్పత్రి నిర్మాణం,రూ.20 కోట్లతో అధునాతన సౌకర్యాలతో పొలాస వ్యవసాయ కాలేజీ,24 గంటల ఉచిత విద్యుత్,మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు ,కాన్సర్ రోగులకోసం ప్రభుత్వ ఆస్పత్రి పాలియేటివ్ కేర్,తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.యమా డేంజర్ యావర్ రోడ్డు విస్తరణ కు జీవో జారీ చేయించామని,ప్రభుత్వ ఆస్థులల్లో 100 ఫీట్లు విస్తరణ చేయించామని,కొత్త మాస్టర్ ప్లాన్ ప్రజల కోరిక మేరకు రద్దు చేయించామన్నారు.మూడో సారి అధికారం లోకి వచ్చి పెన్షనర్స్ కు మంచిపీఆర్సీ,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందేలా చూస్తామన్నారు.,జిల్లా కేంద్రంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్స్,జర్నలిస్టుల కు ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్య సేవల కోసం వెల్ నెస్ కేంద్ర ఏర్పాటుకు ఏడాది క్రితమే ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును పెన్షనర్స్ తో కలిసి వెళ్ళి కోరామన్నారు.అధికారంలో మళ్ళీ బీ.ఆర్.ఎస్.ప్రభుత్వమే వస్తుందని , పెన్షనర్స్ ,ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు,అన్ని వర్గాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతామని,బీ.ఆర్.ఎస్. విజయం లో రిటైర్డ్ ఉద్యోగులు,పెన్షనర్స్ భాగస్వాములు కావాలని సంజయ్ కుమార్ అభ్యర్థించారు.. తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో అత్యధిక పీ అర్సీ 43 శాతం ఇచ్చినట్లే మళ్ళి వచ్చే పీఆర్సీ లో 46 శాతం మంజూరు చేయాలని,5 శాతం మధ్యంతర భృతిని మార్చి 20 శాతం పెంచి ఉత్తర్వులు జారీ చేయాలని,పెండింగ్ డి.ఏ.లు ఎక కాలంలో చెల్లించేలా,జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉద్యోగులకు,ఉపాధ్యాయులు,పెన్షనర్స్,రిటైర్డ్ ఉద్యోగులకు,జర్నలిస్టుల కోసం వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాల పెన్షనర్స్ కు ఆదాయపు పన్ను మినహాయింపుకి కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరాలన్నారు.రియంబర్స్మెంట్ బిల్లులు,ఫస్టు తారీకునే పెన్షన్లు,తదితర పెన్షనర్స్ సమస్యల సత్వర పరిష్కారం కోసం పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని,ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీలు ఇవ్వాలని, పెన్షనర్స్ పలు డిమాండ్లను హరి ఆశోక్ కుమార్ ప్రస్తావించారు. .కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పుప్పాల హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వి.ప్రకాశరావు,ఎండియాకోబు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు,సత్యనారాయణ,మహిళా కార్యదర్శులు కరుణ, విజయలక్ష్మి,నాయకులు పురుషోత్తమ రావు,సంజీవ రావు,బి. రాజేశ్వర్, దేవేందర్ రావు,నారాయణ,సయ్యద్ యూసుఫ్, హన్మాండ్లు,ఎం.డి.ఎక్బాల్, సురేందర్,యాకూబ్ హుస్సేన్,మదుసూదన్ రావు, ఉప్పుగళ్ల మురళీధర్,ప్రసాద్, గంగాధర్,ప్రభాకర్,కమలాకర్ , రాజ్ మోహన్,శివానందం, సైఫోద్దీన్,నర్సయ్య, రవీందర్,శంకర్,తదితరులు ఉన్నారు.

## సంపుకుంటారో...

# సాదుకుంటారో

- దొరల అహంకారాన్ని అణచి వేసేందుకు వస్తున్నా
- ఒక్కసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి
- 40 ఏళ్లుగా జరగని అభివృద్ధిని చేసి చూపిస్తా
- జగిత్యాలను శాంతికి నిలయంగా మారుస్తా
- జగిత్యాల బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణీ
- జగిత్యాలలో నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణీ
- భారీగా తరలివచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

**జగిత్యాల :** దొర అహంకారాన్ని అణిచివేసేందుకు వస్తున్నా... నన్ను సంపుకుంటారో... సాదుకుంటారో... మీ ఇష్టం... ఒక్కసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి...40 ఏళ్లుగా జరగని అభివృద్ధిని చేసి చూపిస్తా... 'అల్లరి' మూకలను దూరం చేసి జగిత్యాలను శాంతికి నిలయంగా మారుస్తా... అని జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, జగిత్యాల బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణీ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా తన నామినేషన్ ను దాఖలు చేశారు. జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ లో గల తమ నివాసం నుంచి భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులతో కలిసి జగిత్యాల పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో ముందుగా విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా కొత్త బస్టాండ్ వరకు వచ్చారు. అక్కడ నిజామాబాద్ ఎంపీ, కోరుట్ల బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ తో కలిసి కొత్త బస్టాండ్ నుంచి టవర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రజలను అభ్యర్థించారు. అనంతరం జగిత్యాల బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణీ మాట్లాడుతూ రోజులు, వ్యక్తులు, విధానాలు మారుతున్నాయని, ప్రజలు కూడా జగిత్యాలలో మార్పును కోరుకుంటున్నారని అన్నారు. ఆ మార్పు బీజేపీతోనే సాధ్యమని అన్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగాయి.దేశంలో గతంలో జరిగిన ఉగ్రదాడుల్లో జగిత్యాలలో ఉగ్ర మూలాలు ఉండేవని, ఇప్పటివరకు పాలించిన వారే వారిని పెంచి పోషించారని అన్నారు. ఎన్ఐఏ సోదాలు కూడా జరిగాయని గుర్తు చేశారు. పీఎఫ్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలను పెంచే పోషించలేదా అని ప్రశ్నించారు. స్థానిక పోలీసు సోదరులను, వారి కుటుంబ సభ్యులను కొంత మంది ఎంఐఎం మూకలు బెంబేలెత్తించి ఇక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసారని అన్నారు. ఈ పాలకుల వల్ల పోలీసులకే న్యాయం జరిగినప్పుడు సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని, ఈసారి ఎన్నికల్లో మార్పును చూస్తారని అన్నారు. జగిత్యాలను శాంతికి నిలయంగా మారుస్తానని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, ప్రజల కోసం తాను కలబడి, నిలబడి ఉంటానని పేర్కొన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేకనే తాను పార్టీ వీడి ప్రజల్లోకి వచ్చానని, నన్ను సంపుకుంటారో లేక సాదుకుంటారో మీ ఇష్టమేనని అన్నారు. జగిత్యాలకు 40 ఏళ్లుగా ఏం చేశారు..? ఇప్పటివరకు 40 ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్ పార్టీ జగిత్యాలలో ఏం చేసిందని ప్రశ్నించారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ 2014లో అనధికారంగా, 2018లో అధికారికంగా పనిచేసి రజకారుల పాలనను తలపించారన్నారు.

మార్పు కోసం తాను వస్తున్నానని, వారిలాగా నేను డబ్బులు పంచలేనని, కానీ ప్రజల కన్నీళ్లు మాత్రం చూస్తానని, ప్రజల బిడ్డగా ఉంటానని అన్నారు. జగిత్యాల లో పేరుకే అభివృద్ధి అని, ఇన్ని రోజుల్లో ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదని అన్నారు. ఇప్పటివరకు జగిత్యాలలో పూర్తిస్థాయిలో రహదారి విస్తరణ జరగలేదని, అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని అన్నారు. తనని గెలిపిస్తే మామిడి మార్కెట్ ను అభివృద్ధి చేసి ఇక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ తీసుకువస్తానని అన్నారు. ఇప్పటివరకు 20 సంవత్సరాలు 40 సంవత్సరాల్లో అదే నాయకత్వం, అదే వ్యవస్థ ఉందని, ప్రస్తుతం 20 రోజులు తనతో నడవాలని, వచ్చే ఐదేళ్లు ప్రజలతో ఉంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల నియోజకవర్గం వర్గాన్ని సువర్ణ అక్షరాలతో లిఖిస్తానని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం ప్రజలు గల్లా ఎగరేసుకునే విధంగా పనిచేస్తానని అన్నారు. దొర అహంకారానికి బలై కన్నీటితో ఉన్నప్పుడు జగిత్యాల ప్రజలు తనను ఓదార్చరని గుర్తు చేశారు. ప్రస్తుతం దొర పాలనను అంతమొందించడానికి, ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం అందించడానికి తాను వస్తున్నానని, ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.

# సీఎం పర్యటనతో ఎలాంటి లాభం లేదు

**పుట్టపర్తి** రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనతో రైతులకు ఎలాంటి భరోసా లభించలేదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.పుట్టపర్తి లో మాట్లాడుతూ కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పుట్టపర్తికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి భరోసా ఇవ్వకుండానే వెళ్ళిపోయాడు అన్నారు. ఎంతో ఆశగా బహిరంగ సభకు వచ్చిన వారికి నిరాశ మిగిలిందని అన్నారు.

## రామగుండం అభివృద్దే నా లక్ష్యం :రాజ్ ఠాకూర్

**గోదావరిఖని :** కాంగ్రెస్ పార్టీ సంఘటిత అసంఘటిత కార్మిక విభాగం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో జిడికె 2ఎ ఇంక్లైన్ ఓవర్ మైన్ కిరణ్ తో పాటు 100మంది సింగరేణి కార్మికులు రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకొని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... అండర్ గ్రౌండ్ గనులు వస్తాయి ఉద్యోగాలు వస్తాయి అనుకుంటే ఓపెన్ కాస్ట్ లు చేసి ఉద్యోగులను తగ్గిస్తున్నరాని అన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలని చుస్తుందాని, ఎంతటి పోరాటం చేయడానికైన వెనకడుగు వెసెది లేదు ప్రైవేట్ పరం కనివ్వం అని అన్నారు..ఒక్క సారి అలోచన చేయండి.. ఈ ప్రాంతంలో ఎలా దోపిడి జరుగుతుందో అలోచన చేయాలని అన్నారు.. ప్రజా హితం కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.. దేశనికి వెలుగులు ఇచ్చిన సింగరేణి కార్మికులకు ఇన్ కాం ట్యాక్ తో పాటు ఇతర ట్యాక్ ను మినహాయింపు చేయాలని రాహుల్ గాంధీ గారు చెప్పారని, సైనికుడికి ఇచ్చే గౌరవం ఇవ్వాలని అన్నారు. యువ మిత్రులందరు ఉద్యమించాలి, దోపిడి పాలనను ప్రశ్నించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మిక బంధువులకు అండగా ఉటుందాని, ఒక్క అవకాశం చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు..నన్ను గెలిపించాలని నాతో కలిసి నడవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పోరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్మికులు పాల్గొన్నారు.

# ముక్కంటి ఆలయం హుండీల రాబడి రూ 1.52 లక్షలు



శ్రీకాళహస్తీశ్వరుని కి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను బుదవారం లెక్కించారు హుండీ ల్లో భక్తులు 28 రోజుల పాటు సమర్పించిన కానుకలు రూ 1.52 లక్షలు 823 లు వచ్చినట్లు ఈవో సాగర్ బాబు తెలిపారు గురు దక్షిణామూర్తి సన్నిధి వద్ద లెక్కింపు కార్యక్రమం చేపట్టారు ఆలయ సిబ్బందితో పాటు పోరుగు సేవకులు కే ఎల్ టి సిబ్బందిని నియమించారు అలాగే రాహు కేతు పూజ దోషనివారణ పూజల్లో ఉపయోగించిన వెండి నాగ పడకల ద్వారా 471 కిలోలు వచ్చినట్లు వివరించారు బంగారు 80 గ్రాములు కాగా 119 నోట్లు విదేశీ నోట్లు వచ్చాయన్నారు గత నెల 11న హుండీలు లెక్కించారని అన్నారు హుండీలో భక్తులు సమర్పిస్తున్న కానుకలు ద్వారా ముక్కంటీశుని ఆదాయం గణనీయంగా పేరుగుతోదన్నారు ఈ హుండీ కార్యక్రమంలో చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఈవో సాగర్ బాబు పాల్గొన్నారు

# పురందేశ్వరి ని విమర్శిస్తే. ఖబర్దార్. కోలా ఆనంద్



ఇతర పార్టీ వాళ్లను విమర్శించినట్లు మా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు. మాట్లాడితే చూస్తూ ఊరుకోబమని ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న మద్యం ఇసుక ఇలాంటి కుంభకోణాలు గురించి. రాష్ట్ర బారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ప్రశ్నిస్తే...ప్రశ్నకు. సమాధానం చెప్పకుండా. విజయ్ సాయి రెడ్డి. సజ్జల రామకృష్ణారెడ్డి. ఆర్కే రోజా మీ నోటికి వచ్చినట్లు ఆమె మీద.అవాకులు చవాకులు పేలిస్తే. మా భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు. అంటూ ఖబర్దార్. వైసిపి నాయకుల్లారా హెచ్చరిస్తున్న కోలా ఆనంద్

## రైతు భరోసాను ప్రారంభించిన

# ఎమ్మెల్యే నవాజ్ భాష

**మదనపల్లె** రైతుల కష్టాలు చూసి వారి సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే నవాజ్ భాషా కొనియాడారు. నేడు మదనపల్లె పట్టణంలోని ఓ ప్రయివేటు ఫన్షన్ హాలు నందు రైతు భరోసా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి చంద్రానాయక్, ఆర్డీఓ మురళి, ఉద్యానవన అధికారి రవీంద్ర బాబు, ఎంపిపి రెడ్డమ్మ, నిమ్మనపల్లె జడ్పీటీసీ రమణారెడ్డి, ఎంపిపి నర్సింహులు, సింగిల్ విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి డిష్ రమణ, సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 2.57 లక్షల మంది రైతులకు 83.73 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విశాఖ ఉక్కు ప్రయివేట్ పరం కానివ్వం

విశాఖ ఉక్కు కోసం 32 మంది బలిదానాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను బీజేపీ ప్రభుత్వం ప్రయివేట్ పరం చేయడదన్ని నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిని నిరాహార దీక్షలు వెయ్యి రోజులకు చేరుకొన్న నేపథ్యం లోదీక్షలకు మద్దతుగా నేడు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ పిలుపునిచ్చాయి. ఈ బంద్ విజయవంతంగా కడపలో నిర్వహించడం జరిగిందని ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాదిమందికి ఉపాధినిచ్చే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయడం ఆపాలి. అదేవిధంగా కరువుప్రాంతం అయినా రాయలసీమ లోని కడప జిల్లాలో సేయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేయి నిరుద్యోగ యువలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. రాయలసీమకు కేంద్ర బిందువులాగా వున్నా కడపలో ఉక్కుపరిశ్రమ నిర్మిస్తే వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లబించడం తోపాటు వలసలు ఆగుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి పరిశ్రమలు నిర్మిస్తున్నట్లు శిలా పలకాలు వేసి వాటిని పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని మంది పడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు బుద్దిచెప్పే విధంగా 2024 సర్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగ యువత సత్తా ఏమోటో చూపిస్తామని తెలిపారు. అధికారం కోసం ప్రకులాడకుండా రాష్ట్రం అభివృద్ధి కోసం, ఉద్యోగాలు కల్పనా కోసం ప్రభుత్వాలు పనిచేయాలని డిమాండ్ చేశారు. లేకపోతె రాష్టంలో మరో ఉక్కు ఉద్యమం చూస్తారని హెచ్చరించారు. ఈ బంద్ లో పి ఎస్ యు నాయకులు నాగేంద్ర, భాస్కర్, నరేష్, పాల్గొన్నారు.

## వైఎస్సార్ విగ్రహంపై జనసేన అభ్యంతరం

**విజయవాడ** వంగవీటి రంగా విగ్రహానికి వర్తించిన సుప్రీంకోర్టు నిబంధనలు వైఎస్సార్ విగ్రహానికి ఎందుకు వర్తించవో నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమాధానం చెప్పాలని జనసేన పార్టీ విజవాడయ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ ప్రశ్నించారు.క్రాంబ్వే రోడ్డులో మైనార్టీ నేత ఖుద్దూస్, వంగవీటి రంగా విగ్రహాలను పెట్టాలని ప్రతిపాదించినప్పుడు లిఖిత పూర్వకంగా సుప్రీంకోర్టు నిబంధనలు తెలియజేసిన కమిషనర్ డివైడర్ పగలకొట్టి వైఎస్ విగ్రహం ఏర్పాటు చేయడంపై ఏం సమాధానం చెబుతారన్నారు. శివాలయం సెంటరును వైఎస్సార్ సర్కిల్గా నామకరణం చేయడం దేవుడితో చలగాటమాడినట్లేనన్నారు. కార్పొరేషన్ కమిషనర్పై హైకోర్టులో న్యాయపోరాటం చేస్తామన్నారు.

# వైకాపా యాత్రకు విశేష స్పందన

**కాకినాడ** కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్ లో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు అధ్యక్షతన వై.సి.పి సామాజిక సాధికార బస్ యాత్ర బహిరంగ సభకు ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, హోం మంత్రి తానేటి వనిత, మంత్రి దాడిశెట్టి రాజా, మంత్రి పినిపే విశ్వరూప్, కాకినాడ ఎంపీ వంగా గీత, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, మంత్రి దాడిశెట్టి రాజా, మాజీ మంత్రి ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, పిఠాపురం ఎంఎల్ఏ పెండెం దొరబాబు, ప్రత్తిపాడు ఎం.ఎల్.ఏ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్. పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షులు ,మాజీ మంత్రి ,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబు కు ఎప్పుడో దృష్టి లోపం ఉందని, ఆయన అధికారం లో ఉంటే పేద ప్రజలు కనిపించరని, నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోరే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్రెడ్డి అన్నారు. పార్టీ స్థాపించి., పక్క పార్టీ వారిని ముఖ్యమంత్రి నీ చేయడానికి తహతహలాడుతున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని విమర్శించారు.మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు వలన మోసగింపబడ్డ సామాజిక వర్గాలన్నీ పురివిప్పి నాట్యమాడుతున్నాయన్నారు. మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ చంద్రబాబు ఎల్లప్పుడూ ప్రాజెక్టు లో పేరుతో దోచుకోవడం తప్ప పేద ప్రజల గురించి ఎప్పుడూ ఆలోచించలేదన్నారు. మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ 2014నుండి 2019వరకు చంద్రబాబు పాలన, 2019 నుండి 2024 వరకూ జగన్ పాలన లో సామాజిక న్యాయాన్ని చూడాల్సిందిగా కోరుతున్నామన్నారు . హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ సామాజిక న్యాయం చేయడంలో లో జగనన్న ముందు జగనన్న తర్వాత అని చూడాలని. రాజు బలవంతుడైతే శత్రువులంతా ఒకటవుతారన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా సామాజిక సాధికార యాత్ర ఒక పండుగలా జరుగుతుందని. స్వాతంత్రం తర్వాత నెల్లూరు జిల్లా నుంచి బి.సి కులానికి చెందిన ఏ ఒక్కరూ మంత్రి కాలేదని. జగన్ వల్లనే మొదటిసారి బి.సి కులం నుండి నేను మంత్రి అయ్యానన్నారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే సామాజిక న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయగోదావరి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ,మంత్రి దాడిశెట్టి రాజా ,ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, పంటబీల రవీంద్ర , బొమ్మి ఇస్రాయిల్, కర్రి పద్మశ్రీ, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ ,డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, ఎస్సీ కార్పొరేషన్ చైర్పర్సన్ పెద్దపాటి అమ్మాజీ, పార్టీ ఎస్సీ సెల్ జోనల్ రీఛార్జ్ గుల్ల ఏడుకొండలు, జడ్పిటిసి సభ్యుడు గుబ్బల తులసి కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ బుర్ర అను బాబు, వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత ,పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

## ఇండిపెండెంట్ అభ్యర్థిగా

# మేకల విజయలక్ష్మినామినేషన్

**రంగా రెడ్డి :** శేరిలింగంపల్లి ఇండిపెండెంట్ అభ్యర్థిగా మేకల విజయలక్ష్మి నామినేషన్ దాకలు చేసారు.అభిమానులు , మద్దతుదారులు వెంటరాగా విజయలక్ష్మి నామినతిఒన్ దాకలు చేసారు. తన అప్లికేషన్ ఓకే అయినందుకు ఆమె సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి నేను ప్రజలకు సేవ చేస్తూ వస్తున్నాను ఒక వాలంటరీ ఆర్గనైజేషన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్థాపించిన సమతా సమత సైనిక్ దళ్ సొసైటీలో నేను పనిచేస్తున్నాను హెడ్ ఆఫీస్ ఢిల్లీ నా అనుభవంతో ఎంతోమంది పేదవాళ్లకు ఎన్నో విధాలుగా పనిచేస్తూ వచ్చాను ప్రతి ఒక్క విలేజ్ నుంచి జిల్లాస్థాయి వరకు అలానే రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల్లో తిరిగి ఆర్గనైజేషన్ పనిచేయటం జరిగిందని తిలిపారు. అలానే 2016 నుండి లోక్ జనశక్త పార్టీ వారు నన్ను పార్టీలో తీసుకోవడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి పనిచేస్తూ వచ్చాను పార్టీ వారు బిజెపితో అలియన్స్ ఉండటం వల్ల ఎన్నికల్లో మాకు నా పోటీ చేయడానికి అవకాశాలు లేకుండా పోయినందువల్ల ఈరోజు నేను బయటకు వచ్చి ఇండిపెండెంట్గా నామినేషన్ వేయడం జరిగిందని తిలిపారు. ..ఓటుకు నోటు లేదు ఈరోజు నా నినాదంతో నేను ముందుకెళ్తాను ఇప్పుడున్న ప్రజెంట్ పార్టీలన్నీ ఓటును డబ్బుతో కొనాలని చూస్తున్నారు అలానే ప్రజలు కూడా ఆ డబ్బులకు బానిస అయిపోయి ఓటు నమ్ముకుంటున్నారు ...అది చాలా దారుణమైన పరిస్థితి దయచేసి పేదవాళ్లందరూ వైపు నేను పని చేయడానికి ముందుకు వచ్చి ఉన్నాను . మహిళలపై ఎన్నో రకాలుగా దాడులు చేస్తున్నారు అలానే ప్రజాస్వామ్యం రక్షణ లేకుండా పోయింది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నేను ముందుకు నడవాలని ఆలోచించాను పేదవాళ్లందరికీ ఎన్నో స్కీమ్స్ ఉన్నాయి ఆ స్కీమ్స్ ఇంప్లిమెంటేషన్ చేయాలని ప్రతి ఒక్క స్లమ్ ఏరియా కాలనీలో రోడ్స్ కానీ డ్రైనేజీ కానీ వాటర్స్ గాని కరెంటు గాని ఇవన్నీ చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి అలానే ప్రైవేట్ స్కూల్స్ ఫీజులు బాగా అధికంగా వసూలు చేస్తున్నారు అలానే గవర్నమెంట్ గురుకుల స్కూల్స్ లో ఫుడ్ పాయిజన్ ప్రాబ్లమ్స్ కూడా మెయింటెన్సరిగా లేదు నిరుద్యోగ సమస్య ఉన్నది వీటినన్నిటిని ఈ రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అధర్మాలను చూడలేక నేను కూడా ముందుకెళ్లి ప్రజలకు సేవ చేయాలని నినాదంతో నేను ముందుకు రావడం జరిగింది. ఒక అంబేద్కర్ వాదిగా ప్రజాసేవ చేద్దామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అలానే ఓసి మహిళలు ఎంతోమంది ఇబ్బందుల్లో ఉన్న వాళ్ళందరికీ ప్రజాసేవ చేయడానికి ముందుకు వచ్చి ఉన్నాను ప్రజాస్వామ్యాన్ని కా పాడాలి ... నేను నామినేషన్ వేయడానికి నాకు మద్దతు తెలిపిన వారు వెంకటేశ్వర్లు తుకారం సంగమ్మ వినీల శ్రీదేవి అలా నేను సపోర్ట్ చేస్తున్న వాళ్ళందరూ ఝాన్సీ పార్వతి దేవి శ్రావణి నీలిమ చాలా మంది ఇంకా కాలేజీ స్టూడెంట్స్ ఎంతోమంది హాజరైన మద్దతు తెలిపి నామినేషన్ సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా గంప కరుణాకర్ నియామకం

**జగిత్యాల** జగిత్యాల స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా గంప కరుణాకర్ న్యాయవాది ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీచేయగా జిల్లా ప్రిన్సిపాల్ అండ్ సెషన్స్ జడ్జి జీ. నీలిమ, సీనియర్ సివిల్ జడ్జి కే. ప్రసాద్ వారికీ నియామక పత్రం అందజేశారు .ఆయన బుధవారం వారు పదవి భాద్యత స్వీకరించారు. ఆయన నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే.శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్. రామకృష్ణ , కోశాధికారి కే. చంద్ర మోహన్, న్యాయవాదులు అందరూ హర్షవ్యక్తం చేశారు..



## ఎమ్మార్పీఎస్ ధర్మపురి

# ఇన్చార్జిగా చిర్ర లక్ష్మణ్ మాదిగ

**జగిత్యాల** ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ గా చిర్ర లక్ష్మణ్ మాధిగను నియమిస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్ మాదిగ ఉత్తర్వులు జారీచేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో యశ్వంత్ రావు పేటకు చెందిన లక్ష్మణ్ ఎమ్మార్పీఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాడని గుర్తించి ఈ నియామకాన్ని చేపట్టినట్లు సురుగు శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ గా నియామకానికి కృషిచేసిన మందకృష్ణ మాదిగ,ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం, జిల్లా కో కన్వీనర్ బెజ్జంకి, ఎంఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ అరికిళ్ల సతీష్ లకుప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# హంగ్ వస్తే ఎవరితో ఎవరు.?

పూర్తిగా పక్కన పెట్టేస్తే బీజేపీకి అంత కన్నా ఎక్కువ సీట్లు వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే ఆ రెండు పార్టీలు కలిసే చాన్స్ ఉంటుంది ఎందుకంటే బీజేపీ ప్రేమిస్తే బీఆర్ఎస్ ప్రేమించాల్సి ఉంటుంది. దానికి తగ్గట్లుగా రాజకీయాలు చేయడంలో బీజేపీ రాటుదేలిపోయింది. బీజేపీ కీలక నేత బీఎల్ సంతోష్ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు తమపై ఆధారపడే అన్ని సీట్లు సాధించాలని తమ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారని ఇప్పటికే టాక్ వినిపిస్తోంది. పార్టీ పూర్తి స్థాయిలో మెజార్టీ సాధించడం కష్టమైన పరిస్థితుల్లో బీజేపీ అదే వ్యూహాన్ని అమలు చేస్తోందని అంటున్నారు. కానీ తాము బీజేపతో కలిసే ప్రశ్నే ఉండదని కేటీఆర్ అంటున్నారు. తమ రెండు పార్టీల మధ్య ఎలాంటి ఒప్పందం లేదని చెబుతున్నారు. తమ మధ్య అలాంటి రాజకీయ బంధమే ఉంటే మేడిగడ్డ విషయంలో కేంద్రం ఎందుకు వ్యతిరేక నివేదిక ఇస్తుందని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. కానీ ఎన్నికల ఫలితాల ముందు రాజకీయాలకు ఎన్నికల ఫలితాల రాజకీయాలకు సంబంధం ఉండదు. అప్పటి రాజకీయాలు అప్పటివే. అందుకే కేటీఆర్ మాటల్ని ఎవరూ పెద్దగా తీసుకునే చాన్స్ లేదు.

### ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్టీ రాకపోతే కాంగ్రెస్ ఏం చేస్తుంది.?

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజార్ట రాకపోతే కాంగ్రెస్ ఏం చేస్తుందన్నది కూడా ఆ పార్టీకి ప్లాన్ బీ ఉందో లేదో స్పష్టత లేదు. నిజానికి తెలంగాణ ఎన్నికలు ఇతర పార్టీల కంటే కాంగ్రెస్ కు అతి పెద్ద సవాల్. కాంగ్రెస్ మెజార్టీ మార్క్ ను తెచ్చుకుంటే ఏ సమస్యా ఉండదు. ఓ సారి కాంగ్రెస్ సీఎం ప్రమాణస్వీకారం చేస్తే ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తారు. గతంలో కేసీఆర్ చూపూపించిన దారిలోనే వెళ్లవచ్చు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి మజ్లిస్ మద్దతు తెలుపుతుంది. అందులో సందేహం లేదు. కానీ ప్రభుత్వం ఏర్పాటుకు సట్లు తగ్గితే కాంగ్రెస్ బీఆర్ఎస్‌తో కలుస్తుందా లేదా అన్నది హాట్ టాపిక్. బీఆర్ఎస్ ఒక వేళ బీజేపీ వద్దు.. కాంగ్రెస్ తోనే కలుద్దామన్న ప్రతిపాదన తెస్తే ఏం చేస్తుందన్నది ప్లాన్ బీలో భాగం. ఒక వేళ అధికారంలో భాగం పంచుకోకపోతే గెలిచిన ఎమ్మెల్యేలు ఉంటారన్న గ్యారంటీ లేదు. అధికారంలో భాగం అయితే.. ప్రధాన ప్రతిపక్షంగా బీజేపీ మారుతుంది. అదే జరిగితే కాంగ్రెస్ కు భవిష్యత్ లో నష్టం జరుగుతుంది. రేవంత్ రెడ్డి వంటి నేతలు బీఆర్ఎస్ తో కలిసి అధికారం పంచుకోవడాన్ని అసలు అంగీకరించకపోవచ్చు.

### హంగ్ అంటూ వస్తే అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే

తెలంగాణ ఫలితాల్లో హంగ్ అంటూ వస్తే అసలు పరీక్ష కాంగ్రెస్ పార్టీకే ఎదురవుతుంది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్నపార్టీకి ఎమ్మెల్యేల్ని కాపాడుకోవడం పెద్ద సమస్య అవుతుంది. మరో ఐదేళ్లు ప్రతిపక్షంలో పోరాడటం సమస్యగా మారుతుంది. అలాగని బీఆర్ఎస్ పార్టీతో కలవలేరు. ఒక వేళ మజ్లిస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలిగిగే సీట్లు తెచ్చుకున్నా అది ముళ్లబాటే అవుతుంది. అందుకే ఇతర పార్టీల ప్లాన్ బీ, సీల కన్నా కాంగ్రెస్ పార్టీకే అసలైన ప్లాన్లు అవసరం. అలాంటి పరిస్థితి రాకుండా పూర్తి మెజార్టీ తెచ్చుకోవాలని కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతోంది.

# మూడోసారి ప్రధాని అవుతా

రికార్డులు సృష్టిస్తున్నారని వివరించారు ప్రధాని మోదీ. ఇదే సమయంలో కాంగ్రెస్‌కి గురి పెట్టారు. 85% కమిషన్ పార్టీ అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేని ఉద్దేశిస్తూ ఆ పార్టీ తమ నేతల్ని రిమోట్ కంట్రోల్‌తో కట్టడి చేస్తుందని సెటైర్లు వేశారు. ఆ పార్టీతో ప్రజలకు జాగ్రత్తగా ఉండాలంటూ చురకలు అంటించారు. పేదలకు చెందాల్సిన డబ్బుల్ని దొంగిలిస్తోందని విమర్శించారు. ఐదేళ్ల పాటు ఉచిత రేషన్ ఇవ్వడం ఉచిత హామీల కిందకు రాదా అని కాంగ్రెస్ ప్రశ్నించడంపైనా తీవ్రంగా స్పందించారు. ఇలాంటి ప్రశ్నలు వేసే కాంగ్రెస్‌కి తాము భయపడాలా అంటూ చురకలు అంటించారు.

# గ్రేటర్ "చేతికి" చిక్కేనా.?

ముఖేష్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, బిక్షపతి యాదవ్, కూన శ్రీశైలం గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితర హేమా హేమీలంతా ఓటమిపాలయ్యారు. 2018 ఎన్నికల్లో మాత్రం ఎల్బీనగర్ నుంచి సుధీర్ రెడ్డి, మహేశ్వరం నుంచి సబితా రెడ్డి మాత్రమే గెలుపొందారు. అయితే వీరిద్దరూ అధికార బీఆర్ఎస్ లోకి వెళ్లిపోయారు. 2009లో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందింది. 2014 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మారింది. అంబర్ పేట, హిమాయత్ నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా ప్రాతినిధ్యం లేదు. ఇక ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, ముషీరాబాద్, గోషామహల్, సికింద్రాబాద్, రాజేంద్రనగర్, కుత్బుల్లాపూర్ లలో గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి ఎదురైంది. పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ రెండో స్థానంలో నిలుస్తూ వచ్చింది. నాంపల్లి, కార్వాన్, చాంద్రాయణ గుట్ట, యాకత్ పుర నియోజకవర్గాలను తొలుత కాంగ్రెస్ పార్టీ గెలుపు పొందుతూ వచ్చింది. కానీ అనూహ్యంగా అక్కడ ఎంఐఎం పట్టు బిగిస్తూ వచ్చింది. కాంగ్రెస్కు పొట్టున్న నియోజకవర్గంగా మలక్ పేట ఉండేది. క్రమేపి ఆ నియోజకవర్గం కూడా ఎంఐఎం చెప్పు చేతల్లోకి వెళ్లిపోయింది. పాతబస్తీలోని ఏడు నియోజకవర్గాల్లో ఈసారి కనీసం రెండు నియోజకవర్గాలైనా గెలుపొందాలన్న వ్యూహంతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నాయి. అందుకే ఈసారి గ్రేటర్ లో తప్పకుండా మెజారిటీ స్థానాలను గెలుపొందుతామని కాంగ్రెస్ నాయకత్వం ఆశలు పెట్టుకుంది. ఇప్పటికే 24 నియోజకవర్గాలకు గాను 23 చోట్ల అభ్యర్థులను ఖరారు చేసింది. ప్రచారం సైతం ఊపందుకుంది. కేవలం చార్మినార్ స్థానం మాత్రమే పెండింగ్ ఉంది. ఈసారి సామాజికంగా, ఆర్థికంగా బలమైన నేతలను కాంగ్రెస్ పార్టీ బరిలో దించింది. దీంతో అధికార బీఆర్ఎస్ తో గట్టి ఫైట్ నడుస్తుందని విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరి కాంగ్రెస్ ప్రయత్నం ఎంత వరకు సఫలీకృతం అవుతుందో చూడాలి.

# ఒక్కో సభకు 2కోట్లు.?

ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.సీఎం కేసీఆర్ సభలకు జన సమీకరణ చేయడం అభ్యర్థులకు తలకు మించిన భారంగా మారుతుంది. ఏ నియోజకవర్గానికి వెళ్ళినా అక్కడ స్థానిక పార్టీ నేతలు జనసమీకరణ విషయంలో ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. 2018 ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలలో ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తుందని వారు లబోదిబోమంటున్నారు. సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభకు ఒక్కొక్క సభకు కనీసం రెండు కోట్ల రూపాయలు మేర ఖర్చవుతుందని వారు వాపోతున్నారు. తమ కోసం కేసీఆర్ పర్యటించి పెద్దఎత్తున ప్రచారం చేయడం ప్లస్ అని భావిస్తున్నప్పటికీ, సభలకు జన సమీకరణ, అవుతున్న ఖర్చు నేపథ్యంలో అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. ఇక మరోవైపు సభా వేదికల వద్ద కూడా సర్వే సంస్థలు జనం నాడిని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ ఆధిక్యం దక్కుతుందని ప్రచారం చేస్తున్న సంస్థలు కూడా లేకపోలేదు. ఇక ఈ ఎన్నికల్లో జయాపజయాలు మాట అటుంచి ప్రస్తుతం అవుతున్న ఖర్చు మాత్రం అభ్యర్థులకు మోత మోగిపోతుంది. గత ఎన్నికల కంటే ఎక్కువ ఖర్చు పెట్టాల్సిన పరిస్థితులు అన్ని నియోజకవర్గాలలోనూ కనిపిస్తున్నాయి.

# జగన్ అక్రమాస్తుల కేసుల్లో కీలక మలుపు

పరిగణించేందుకు అంగీకరించింది. పిల్ లో సవరణలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు నెంబరు కేటాయించాలని రిజిస్ట్రీకి ఆదేశాలు ఇచ్చారు. ప్రతివాదులు జగన్, సీబీఐకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సీబీఐ కోర్టులో జగన్ కేసుల విచారణ వేగంగా పూర్తయ్యేలా ఆదేశించాలన్న హరిరామ జోగయ్య పిటిషన్ వేశారు. ఇలాంటి పిటిషన్ సుప్రీంకోర్టులో గత శుక్రవారం రఘురామకృష్ణరాజు దాఖలు చేశారు. శుక్రవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ధర్మాసనం విచారణ జరిపింది జగన్ అక్రమాస్తుల కేస్లులో విపరీతమైన జాప్యం ఎందుకు జరుగుతోందని ధర్మాసనం ప్రశ్నించింది. విచారణ ఎందుకు జాప్యం అవుతుందో కారణాలు చెప్పాలని సీబీఐని ఆదేశించింది. సీబీఐ సహా ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జనవరికి వాయిదా వేసింది. విపరీతమైన ఆలస్యం జరుగుతున్నందున సీఎం జగన్ ఆస్తుల కేసుల విచారణను వేరే రాష్ట్రానికి మార్చాలని ఎంపీ రఘురామ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ సీబీఐ కోర్టులో జగన్ కేసులపై విపరీతమైన జాప్యం జరుగుతోందని 3071 సార్లు జగన్ కేసును సీబీఐ కోర్టు వాయిదా వేసినట్లు పిటిషన్‌లో ప్రధానంగా ప్రస్తావించారు. జగన్ ప్రత్యక్షంగా హాజరుకాకుండా సీబీఐ కోర్టు మినహాయింపు ఇచ్చిందని వందల కొద్దీ డిశ్చార్జి పిటిషన్లు వేసినట్లు పేర్కొన్నారు.వైఎస్ జగన్‌పై సీబీఐ నమోదు చేసిన 11 కేసులు ఇప్పటివరకు 3,041 సార్లు వాయిదా పడ్డాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. వీటి విచారణ త్వరగా జరిపి నిందితులను శిక్షించాలన్న ఉద్దేశం సీబీఐలో కనిపించట్లేదని.. ఇందులో ప్రధాన నిందితుడిగా ఉన్న జగన్‌కు ఇష్టానుసారం వాయిదాలు కోరే స్వేచ్ఛనిచ్చారని ప్రస్తావించారు. అందువల్ల ఈ కేసుల విచారణకు అంతు లేకుండా పోతోందని.. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తుంటే కేసుల విచారణ ప్రారంభమయ్యే పరిస్థితే కనిపించట్లేదు అంటూ పిటిషన్‌లో కోర్టుకు వివరించారు. అందువల్ల వెంటనే దేశ సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుని.. ఈకేసుల విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని రఘురామ పిటిషన్‌లో కోరారు. మరో వైపు జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ బెయిల్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నరారని బెదిరింపులకు పాల్పడుతూ అవినీతి చేస్తున్నరని తమ అక్రమాస్తుల కేసుల్లో సాక్షులను ప్రభావితం చేస్తున్నారని ఆరోపిస్తూ ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా ఓ ఫిర్యాదును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపారు. వారి బెయిల్ రద్దు చేయాలని కోరారు. త్వరలో సీబీఐ కోర్టులో ఇదే విజ్ఞప్తితో పిటిషన్ దాఖలు చేసే ఆలోచనలో ఉన్నారు.

# ఎవరేం చేశారో ఆలోచించాలి విపక్షాల మాయలో పడొద్దు

ఓటు వేసే సమయంలో ఆలోచించాలన్నారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ కావాలా, 24 గంటల విద్యుత్ కావాలా ఆలోచించాలని కేసీఆర్ ప్రజలను కోరారు.పోడుపట్టాలతో పాటు రైతుబంధును కూడ అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతు బంధు వృధా అని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారన్నారు. రైతు బంధు ఉండాలా వద్దో తేల్చుకోవాలని ఆయన ప్రజలను ప్రశ్నించారు.రైతుబంధును రూ. 16 వేలకు పెంచుతామన్నారు. ధరణిని ఎత్తివేస్తే మళ్లీ రెవిన్యూ అధికారుల పెత్తనం రానుందని ఆయన చెప్పారు. ఎవరి భూములపై వారి హక్కులుండేలా చేసిన ధరణి కావాలా రెవిన్యూ అధికారుల పెత్తనం కావాలో తేల్చుకోవాలని ఆయన ప్రజలను కోరారు. కేసీఆర్ బతికున్నంత కాలం తెలంగాణ రాష్ట్రం సెక్యులర్ రాష్ట్రంగా ఉంటుందని తెలంగాణ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు కొనసాగాలంటే మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ సీఎం కేసీఆర్ అభిప్రాయపడ్డారు.

# అందుకే పదేళ్లు తెలంగాణలో పోటీకి దూరంగా ఉన్నాం

విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వారందరికీ నామినేషన్ పత్రాలను అందించారు పవన్ కళ్యాణ్. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ బలి దానాలతో సాకారమైన తెలంగాణను బంగారం చేసుకోవాలన్నారు. హోం రూల్ ఉండాలనే ఉద్దేశంతో దశాబ్దకాలం పోటీకి దూరంగా ఉన్నామన్నారు. తెలంగాణ యువత ఆకాంక్షలు నెరవేరాల్సి ఉందన్నారు. తెలంగాణ ప్రజల కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా ఉంటామన్నారు పవన్. 2008లోనే తాను తెలంగాణ వ్యాప్తంగా తిరిగి ఇక్కడి ప్రజల బాధలను అర్థం చేసుకున్నానని పవన్ కళ్యాణ్ చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి జనసేన పార్టీని ముందుకు నడిపించేలా చేస్తోందన్నారు. తెలంగాణ ఆవిర్భవించిన దశాబ్దకాలం తర్వాత జనసేన ఇక్కడ పోటీ చేస్తోందన్నారు. 1200 మందికి పైగా యువత, విద్యార్థుల ఆత్మగౌరవార్థం హోంరూల్ పాటించాలనే ఆలోచనతో దశాబ్దం పాటు పోటీకి దూరంగా ఉన్నట్లు చెప్పారు. తెలంగాణ అభివృద్ధి ఆశయ సాధన కోసం జనసేన కట్టుబడి ఉందన్నారు. ఏపీపై దృష్టి సారిస్తూనే తెలంగాణ ప్రజలకు అండగా ఉండాలన్న లక్ష్యంతో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో జనసేన దిగుతున్నట్లు పవన్ కళ్యాణ్ చెప్పారు.

### జనసేన నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే

కూకట్‌పల్లి: ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, తాండూరు: నేమూరి శంకర్ గౌడ్, కోదాడ: మేకల సతీష్ రెడ్డి, నాగర్ కర్నూల్: వంగల లక్ష్మణ్ గౌడ్, ఖమ్మం: మిర్యాల రామకృష్ణ, కొత్తగూడెం: లక్కినేని సురేందర్ రావు, వైరా (ఎస్టీ): డా. తేజావత్ సంపత్ నాయక్, అశ్వారావుపేట(ఎస్టీ): ముయబోయిన ఉమాదేవి.

# పీకేలు వచ్చినా, డీకేలు వచ్చినా మా ఏకే-47 కేసీఆర్‌ను ఏం చేయలేరు

దిగారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్, బీజేపీలపై మంత్రి హరీశ్ రావు తనదైన శైలిలో కౌంటర్లు వేశారు. పీకేలు వచ్చినా డీకేలు వచ్చినా తెలంగాణలో ఉన్న ఏకే 47 అయిన కేసీఆర్‌ను ఏం చేయలేరంటూ కౌంటర్ పేల్చారు. కేసీఆర్ నామినేషన్లు వేయనున్న నేపథ్యంలో ఐఓసీ మైదానం వద్ద హెలిప్యాడ్ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు నామినేషన్ వేసేందుకు సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం నుంచి హెలికాప్టర్‌లో గజ్వేల్ చేరుకుంటారని తెలిపారు. అనంతరం గజ్వేల్ నుంచి హెలికాప్టర్‌లో కామారెడ్డి చేరుకొని నామినేషన్ వేస్తారని చెప్పారు. అనంతరం అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సభ గజ్వేల్‌లో ఈనెల 28 తారీఖున నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందని హరీశ్ రావు తెలిపారు. 2014, 2018లో కూడా ముగింపు సభ గజ్వేల్‌లోనే చేసుకున్నామని రాష్ట్రంలో అద్భుతమైన విజయం సాధించామని హరీశ్ రావు గుర్తు చేశారు. అప్పుడు కూడా అదే ఆనవాయితీ కొనసాగించబోతున్నామన్నారు. కేసీఆర్‌కు ఓటు వేసి రుణం తీర్చుకునేందుకు గజ్వేల్ ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలే కాదు ప్రజలు కోరని పనులను కూడా గజ్వేల్‌లో సీఎం పూర్తి చేశారన్నారు. కరువు పీడిత ప్రాంతమైన గజ్వేల్ నేడు కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలమయ్యిందన్నారు. లక్షలకుపైగా మెజారిటీతో గజ్వేల్‌లో గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. కొందరు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పెద్దవాళ్ల మీద పోటీ చేస్తే పెద్దవాళ్లం అవుతామని అనుకుంటున్నారని పరోక్షంగా ఈటల రాజేందర్ మీద విమర్శలు చేశారు. కేసీఆర్‌కు సరితూగే నాయకుడు ఈ రాష్ట్రంలో మరెవరూ లేరన్నారు. పక్క జిల్లాలు, నియోజకవర్గాల నుంచి కిరాయి మనుషులను తెచ్చుకొని షో చేయాల్సిన అవసరం మాకు లేదు. తెలంగాణ ద్రోహులంతా రాష్ట్రంలో ఏకమవుతున్నారని షర్మిల కాంగ్రెస్ పార్టీకి, పవన్ కళ్యాణ్ బీజేపీ పార్టీకి మద్దతు పలుకుతున్నారని హరీశ్ విమర్శించారు. ఆనాడు తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన శక్తులు నేడు కాంగ్రెస్, బీజేపీ రూపంలో తెలంగాణపై దాడి చేసేందుకు కుట్ర చేస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇలాంటి వాళ్ల చేతుల్లో పెడితే ఆగం అవుతామన్నారు హరీశ్ రావు.

# చంద్రబాబు క్వాష్ పిటిషన్లో సుప్రీం తీర్పుపై సస్పెన్స్

స్కిల్ కేసులో నమోదు చేసిన ఎఫ్ఐఆర్, రిమాండ్ క్వాష్ చేయాలంటూ దాఖలైన పిటిషన్ పై విచారణ సందర్భంగా ఆయనకు సెక్షన్ 17 వర్తిస్తుందా లేదా అన్న దానిపై తీవ్ర వాదోపవాదాలు సాగాయి. సుప్రీం విచారణలో ఇరువైపులా న్యాయవాదులు పలు పాత తీర్పుల్ని ప్రస్తావిస్తూ తమ వాదనను అంగీకరించాలని పట్టుబట్టారు. దీంతో వాదోపవాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును మాత్రం వాయిదా వేసింది. అయితే తేదీని మాత్రం ప్రకటించలేదు. కానీ తాజాగా ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ కోరితే, ముందు క్వాష్ పై తీర్పు ఇచ్చి ఆ తర్వాత దీన్ని విచారిస్తామని తెలిపింది. దీంతో బుధవారం క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇచ్చి నేడు ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పై విచారణ చేపడుతుందని అంతా భావించారు. కానీ బుధవారం తీర్పు మాత్రం వెలువడలేదు. ఈ నేపథ్యంలో నేడు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ తీర్పు వెలువరించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాతే ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పై విచారణ చేపట్టనుంది. చంద్రబాబుపై ఈ ఏడాది సెప్టెంబర్ 10న స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో ఏపీ సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి అర్ధరాత్రి ఆయన్ను నంద్యాలలో అరెస్టు చేసింది. అక్కడి నుంచి విజయవాడకు తీసుకొచ్చి ఏసీబీ కోర్టులో హాజరుపర్చింది. అనంతరం ఏసీబీ కోర్టు చంద్రబాబుకు రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు. అక్కడ 52 రోజుల రిమాండ్ తర్వాత హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో విడుదల అయ్యారు. ఈ కేసులో నేడు సుప్రీంకోర్టు క్వాష్ పిటిషన్ ను ఆమోదిస్తే ఈ కేసుతో పాటు మిగతా కేసుల్లోనూ చంద్రబాబుకు ఊరట లభించడం ఖాయం.

# కృష్ణా జలాలపై సుప్రీంకోర్టులో వాదనలు

కేంద్రం కృష్ణా ట్రైబ్యునల్‌కు కొత్త విధివిధానాలు ప్రతిపాదించింది. దీని వల్ల ఏపీకి అన్యాయం జరుగుతుందని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై తమకు ఉన్న అభ్యంతరాలతో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రధానమంత్రికి లేఖ కూడా రాశారు. అయినా కేంద్రం అవేమీ పట్టించుకోకుండా గెజిట్ కూడా విడుదల చేసింది. దీంతో కేంద్రం తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టులో సవాల్ చేసింది ఏపీ ప్రభుత్వం.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్‌దత్తా బెంచ్. ఈ పిటిషన్ విచారణకు తీసుకోవడంపై తెలంగాణ ప్రభుత్వ తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సి.ఎస్.వైద్యనాథన్ తీవ్ర అభ్యంతరం తెలిపారు. కేంద్రం ప్రపోజ్ చేసిన అంశాలను సవాల్ చేయడానికి వీల్లేదన్నారు. అందుకే పిటిషన్‌కు విచారణార్హత లేదని వాదించారు. ఆర్టికల్ 262 ప్రకారం రాష్ట్రాల మధ్య సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రం నియంచించిన ట్రైబ్యునల్ లాంటి కేంద్ర సంస్థలకు ఉందని గుర్తు చేశారు. దీనిపై బెంచ్‌లో ఉన్న న్యాయమూర్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటిలో సమస్యలు లేకుండా ఇరు వర్గాలను ఒప్పించి చేయాలన్నారు. ఇలాంటి వాటిలో వివాదం లేదని చెప్పడం మిథ్య అవుతందన్నారు. కృష్ణా జలాలపై తీసుకొచ్చిన ప్రతిపాదనలపై సుప్రీంకోర్టులో కేసు వేస్తున్నట్టు ట్రైబ్యునల్‌కు సమాచారం ఇచ్చినట్టు ఏపీ ప్రభుత్వ తరపున వాదిస్తున్న అడ్వకేట్ జైదీప్ గుప్తా తెలియజేశారు. అప్పుడు కూడా జోక్యం చేసుకున్న బెంచ్ న్యాయపరమైన సమస్యల్లోకి ట్రైబ్యునల్ వెళ్లబోదని తెలిపారు. విచారణ సందర్భంగా ఈ అంశంపై కేంద్రం తరుపున కూడా వాదనలు వినాల్సి ఉంటుందని బెంచ్ పేర్కొంది. అయితే కేంద్రం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ అందుబాటులో లేనందున కేసును వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. తమకు మొదటి నుంచి అన్యాయం జరుగుతుందని అందుకే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని తెలంగాణ తరుపున అడ్వకేట్ వాదించారు. లెక్కల ప్రకారం 70 శాతం నీళ్లు తాము వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. అలా అయితే తమకు అన్యాయం జరుగుతుందన్నారు ఏపీ తరుపు అడ్వకేట్. తమ ప్రాంతాన్ని ఎడారిగా మార్చేందుకు తెలంగాణ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇరు వాదనలు విన్న బెంచ్ అఫిడవిట్స్ సమర్పించాలని సూచిస్తూ కేసును నవంబర్ 29కి వాయిదా వేశారు.

# సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేయండి

**- గులాబీ జెండాలతో రెపరేప లాడిన కాలేరు ఎన్నికల ప్రచార పాదయాత్ర**

**- ముఖ్యఅతిధి గా పాల్గొన్న మంత్రితలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్ :** ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధ్యక్షతన, మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిధి గా బాగ్ అంబర్ పేట లోని గజానంద్ గడ్డ లో ప్రారంభం అయి పాముల బస్తి, పొచమ్మ బస్తి, కుర్మ బస్తి మీదుగా గంగ బౌలీ వరకు జరిగిన ఎన్నికల ప్రచార యాత్రకొనసాగింది. మంత్రి శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేసిన సంక్షేమం మరియు అభివృద్ధిని వివరించి, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఘనమైన మెజారిటీ అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, నియోజక వర్గ పరిశీలకులు గంద్ర మోహన్ రెడ్డి, కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ చంద్ర మోహన్, సీనియర్ నాయకురాలు రెడ్డి పద్మావతి పార్టీ నాయకులు, మహిళా నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో బాబు నమ్మకం భవిష్యత్తు గ్యారెంటీ

**- ప్రచారంలో పాల్గొన్న బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**

**- తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోశయ్య**

**బద్వేలు** బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్లలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేశారు బాబు నమ్మకం భవిష్యత్తు గారంటీ పేరుతో ఉన్న కరపత్రాలు ప్రజల వద్దకు వెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమలు చేసే పథకాల గురించి వారికి వివరించారు బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రోశయ్య మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్ పోరుమామిళ్ల సర్పంచ్ సుధాకర్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు అంతకుముందు పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కంటైనర్

**శ్రీకాకుళం** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట సమీపంలోని జమ్ము జంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ పై...అదుపుతప్పిన కంటైనర్ విద్యుత్ స్తంభాన్నీ ఢీ కొట్టింది. కోల్ కత్తా నుంచి విశాఖ వైపు వెళున్న ఖాళీ కంటైనర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొనటంతో కంటైనర్ ముందు భాగం వంతెన పైనుంచి కిందకు వేలాడుతూ మధ్యలో నిలిచింది. కంటైనర్ ఫ్లై ఓవర్ నుంచి కిందకు జారి పడకపోవటంతో పెను ప్రమాదం తప్పింది. నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిపై లారీ ప్రమాదాన్ని చూసిన ప్రయాణికులు నిర్ఘాంత పోయారు

# ఐఐఐటీడీఎమ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదు


**కర్నూలు** రాష్ట్ర విభజన తర్వాత కర్నూలు శివారులో జగన్నాథగట్టుపై ఐఐఐటీడీఎమ్ ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కర్నూలులో మీడియాతో మాట్లాడుతూ.. ఐఐఐటీడీఎమ్‌లో 300 కోట్లకు పైగా అభివృద్ధి పనులపై సమీక్షించినట్లు తెలిపారు. రాష్ట ప్రభుత్వం ఐఐఐటీడీఎమ్ నిర్మాణం, వసతి కల్పనకు సహకరించడం లేదని విమర్శించారు. ఇంత వరకూ కాంపౌండ్ వాల్, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్డు, నీటి సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించకపోవడం విచారకరమని దగ్గుబాటి పురందేశ్వరి విమర్శలు గుప్పించారు.

# జగిత్యాల బిఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాట

**- ఎన్నికల వేళ మీకు తగునా**

జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల నియోజకవర్గం యందు భారత రాష్ట్ర సమితి పార్టీలో అంతర్గత వర్గపోరు ఇటీవల బయటపడింది తెలుగుదేశం పార్టీ నుండి బి ఆర్ఎస్ లో చేరిన పెద్ద మనిషి ఆయనతోపాటు ఆయన అనుచరులను కూడా టి టిడిపి లోంచి బి అర్ ఎస్ లోకి తీసుక వచ్చారు ప్రస్తుతం ఆయన అనుచరుల హవానే జగిత్యాలలో నడుస్తుంది, దాంతో తెలంగాణ ఉద్యమ కాలం నుండి పార్టీలో ఉన్న సీనియర్ కార్యకర్తలకు,ప్రజా ప్రతినిధులకు మాజీ తెదేపా,ప్రస్తుత బి అర్ ఎస్ వర్గానికి మధ్య అంతర్గత పోరు ఇటీవల తారా స్థాయికి చేరినట్లు విశ్వసనీయ సమాచారం,ఇటీవల క్యాంప్ ఆఫీసులో ఇరు వర్గాల నాయకుల బహాబహి మాటలు యుద్ధం కూడా జరిగిన తీరు ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కే ఆటంకంగా మారే అవకాశం ఉంది.ఎమ్మెల్యే అభ్యర్థి మృదు స్వభావి, మంచి మనిషిగా ఎందరికో ఉచిత చికిత్స అందించిన ఆయనకు వీళ్ళ తీరు కొత్త తలనొప్పిగా మారింది, ఎన్నికల సమయంలో అందరికీ ప్రాధాన్యత ఇవ్వాలి కానీ ప్రస్తుత పార్టీ ప్రజా ప్రతినిధులను సైతం దీన్ని విస్మరించి తాజాగా వచ్చిన నాయకులే అన్ని అయ్యి అధికారం చెలాయిస్తు ఉండడంతో, ఈ విషయం ఆ నోట ఈ నోట పాకి ఈ అంతర్గత పోరు బయటకు పొక్కింది ముఖ్యంగా పనిచేసే వారికి అవకాశం ఇస్తూ పార్టీలో కోవర్టులు గా ఉన్న కొందరు సీనియర్ సిటిజన్స్ ను దూరం పెడితే ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదు, కానీ ఇలాంటి వారికి చెక్ పెట్టాకుంటే జరిగే నష్టం అంచనా వేయలేం అని

పార్టీని ప్రాణంగా ప్రేమించే కిందిస్థాయి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొందరు అధికారం కోసం పార్టీలోకి వలస వచ్చిన సీనియర్ నాయకులు ,కుర వృద్ధు లీడర్ల కు ఎన్నికల ప్రచార బాధ్యత అప్పగించడంతో ఈ అంతర్గత కుమ్ములాట మరింత పెరిగింది బాహాటంగానే ఇటీవల ఒకరిని ఒకరు విమర్శించు కునే స్థాయికి వచ్చింది పార్టీలో అందరూ కలిసి మెలిసి పనిచేయాల్సింది పోయి క్రమశిక్షణ రహితంగా వ్యవహరిస్తున్న వారితో భవిష్యత్తు పార్టీ మనుగడకే ఇబ్బందిగా మారే



పరిస్థితి వచ్చింది,శాసనసభ అభ్యర్థితోనే అభివృద్ధి

శాసన సభ అభ్యర్థి శ్రమతోనే జగిత్యాల అభివృద్ధి పథంలో దూసుకుపోయింది జగిత్యాలలో నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, కొత్త కలెక్టర్ రేట్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇలా ప్రతి ప్రజా సంక్షేమ పథకం ప్రజల కోసమే అయినప్పటికినీ కొందరు ఇలాంటి స్వార్థ పరులైన కమీషన్ రాయుల్ల వలన బి ఆర్ఎస్ మనుగడకే ఆపద వచ్చింది.తక్షణమే ఇలాంటి అంతర్గత కలహాల పట్ల పార్టీ పెద్దలు జాగ్రత్త వహించి అందరిని సమన్వయ పరచి ముందుకు సాగాలి అని ఆయన అభిమానులు అంటున్నారు. వార్తలు రాసేటప్పుడు మాకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని మీ శ్రేయోభిలాషులుగా మీ ముందుకు తీసుకొస్తాం మేము జర్నలిస్టులం ఏ పార్టీకి అనుకూలం కాదు వ్యతిరేకం కాదు,విజ్ఞప్తి తప్ప ఇది విమర్శ మాత్రం కాదు , మేము ఉన్నది ఉన్నట్టు చెప్తామే కానీ ఎవరిపై తప్పుడు వార్తలు రాయడం మా ఉద్దేశం కాదు, మీ క్షేమం కోసమే, మేము లోపాలను అన్వేషిస్తాం ఇది గ్రహించండి మిమ్మల్ని మీరు మార్చుకోండి లోపాలను సరిదిద్దుకోండివిజయాన్ని



# అల్లు అర్జున్‌ను నేను అలా అనలేదు : అనసూయ

యాంకర్ అనసూయ కేరీర్ ఆరంభం నుంచి వార్తల్లో నిలుస్తూనే ఉన్నది. ఆమె ఎక్కడ మాట్లాడినా ఎక్కడో ఏదో విషయంలో అడ్డంగా బుక్ అవుతూ ఉంటుంది. తాజాగా ఇటీవల ఆమె ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూతో మరోసారి వివాదాల్లో చిక్కుకుంది. టీవీ నుంచి సిల్వర్‌స్క్రీన్‌కు అప్‌గ్రేడ్ అయిన అనసూయ అనతి కాలంలోనే వినూత్న పాత్రలు పోషిస్తూ బిజీ అవుతూ వస్తున్నది. ముఖ్యంగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన 'రంగస్థలం, పుష్ప' సినిమాలతో జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ క్రమంలో తమిళంలోనూ కొన్ని సినిమాల్లోను నటించింది. ఇదిలాఉండగా ఈ మధ్య సినిమాలతో కాకుండా తన సోషల్‌మీడియా పోస్టులు, సెటైర్లతో ట్రెండింగ్‌లో ఉంటూ వస్తుంది. ఈ క్రమంలో ఆమె ఈ మధ్య ఓ యూట్యూబ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పుష్ప సినిమా గురించి మాట్లాడుతున్న సందర్భంలో 'అల్లు అర్జున్ సామాజిక మాధ్యమాల్లో తన డ్యాన్స్ గురించి ఫ్యాన్స్ ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌ను తీసుకుని తన అప్‌కమింగ్ సినిమాలలో సరి చేసుకుంటాడని, అదేక్రమంలో పుష్ప సినిమాలో కొన్ని మిస్టేక్స్ చేశాడని ఇప్పుడు 'పుష్ప2'లో అలా జరగకుండా చూసుకుంటున్నాడని' ఆమె చెప్పినట్లుగా వార్తలు వైరల్ అయ్యాయి.

# కార్తి, రాజుమురుగన్, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ 'జపాన్' నుంచి టచ్చింగ్ టచ్చింగ్ పూర్తి వీడియో సాంగ్ విడుదల

హీరో కార్తి తన 25వ చిత్రం 'జపాన్' తో ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధంగా వున్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ హీస్ట్ థ్రిల్లర్ ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ట్రైలర్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.జివి ప్రకాష్ కుమార్ జపాన్ కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. ఇప్పటికే విడుదలైన పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి టచ్చింగ్ టచ్చింగ్ పూర్తి వీడియో సాంగ్ ని విడుదల చేశారు మేకర్స్. జీవీ ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన ఈ పెప్పీ అండ్ క్యాచి మ్యాసీ నెంబర్ ని ఇంద్రావతి చౌహాన్ కలిసి స్వయంగా కార్తి ఆలపించారు. కార్తి వాయిస్ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే భాస్కరభట్ల అందించిన లిరిక్స్ మాస్ అప్పీలింగ్ గా వున్నాయి. ఈ పాటలో కార్తి, అను ఇమ్మాన్యుయేల్ కెమిస్ట్రీ ఫ్యాషనేటింగ్ అండ్ కలర్ ఫుల్ గా వుంది. కార్తి, అను ఇమ్మాన్యుయేల్ డ్యాన్స్ మూమెంట్స్ మెస్మరైజ్ చేశాయి. విజువల్స్ చాలా ఎట్రాక్టివ్ గా వున్నాయి. ముఖ్యంగా కార్తి జపాన్ గెటప్, మ్యానరిజం ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. జపాన్ కార్తీకి క్రేజీ క్యారెక్టర్. ఎక్స్ ట్రార్డినరీ మేకోవర్ తో కార్తి పూర్తిగా భిన్నమైన అవతార్‌లో అలరించనున్నారు. ఈ చిత్రంలో కేఎస్ రవికుమార్, సునీల్, విజయ్ మిల్టన్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు.

# మహిళా శక్తిని బలపరిచే సినిమాలకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడకు వచ్చా : సమంత



హాలీవుడ్ సూపర్ హీరోస్ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా ఉండే క్రేజ్ ఎలాంటిదో మన అందరికీ తెలిసిందే. మళ్లీ చాలా రోజుల తర్వాత అలాంటి చిత్రం 'ది మార్వెల్స్' పేక్షకుల ముందుకు రానుంది. మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా 2019లో వచ్చిన కెప్టెన్ మార్వెల్‌కు సీక్వెల్‌గా ఈ చిత్రం రానుంది. 2020లో నియా డకోస్టా దర్శకత్వంలో ప్రారంభమైన ఈ సినిమా ఎట్టకేలకు అన్ని హంగులు పూర్తి చేసుకుని దీపావళి కానుకగా నవంబర్ 10న విడుదలకు సిద్ధమైంది. కెప్టెన్ మార్వెల్‌గా బ్రీ లార్సన్, మిస్ మార్వెల్‌గా ఇమాన్ వెల్లనీ, మొనికాగా తెయోనా పారిస్ నటించిన ఈ చిత్రం ట్రైలర్ తాజాగా విడుదలవగా అన్ని వర్గాల నుంచి మంచి రెస్పాన్స్ వస్తున్నది.

2019లో వచ్చిన కెప్టెన్ మార్వల్ ప్రపంచవ్యాప్తంగా మంచి విజయం సాధించి నిర్మాతలకు ఊహించని లాభాలను తెచ్చి పెట్టింది. దీంతో ఇప్పుడు రాబోతున్న సినిమాపై అంతటా వీపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఈ క్రమంలో అప్పట్లో భారతదేశంలో స్టార్ హీరోయిన్స్ సమంత , తమన్నా, రకుల్, కాజల్‌తో ప్రచారం చేయించినట్టుగానే ఇప్పుడు విడుదల అవుతున్న 'ది మార్వెల్స్'కు కూడా మరోసారి ప్రమోషన్స్ చేయించాలని అనుకున్నట్లు ఆ చిత్ర యూనిట్ మూడు నెలల క్రితం తెలిపింది. అయితే ప్రస్తుతం సమంత మాత్రమే ఈరోజు హైదరాబాద్‌లో జరిగిన ఈ ప్రమోషన్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమంత మాట్లాడుతూ మార్వెల్స్, ఎవెంజర్స్ సినిమాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. మహిళా శక్తిని బలపరిచే సినిమాలకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడకు వచ్చానని నేను మార్వెల్ చిత్రాలకు పెద్ద మానిని తెలిపింది. నేను ఓ ఎవెంజర్ అయి నాకో టీమ్ ఉంటే అందులో నా ఫ్యాన్స్ ఉండాలని కోరుకుంటానని, అదే హీరోలు టీమ్‌గా ఉండాలనుకుంటే అల్లు అర్జున్, విజయ్, అలియా, ప్రియాంకా చోప్రా వంటి వారు ఉండాలని కోరుకుంటానంది. కాగా ఈ సినిమాలో కెప్టెన్ మార్వెల్‌తో పాటు మిస్ మార్వెల్, కెప్టెన్ మొనికలు కూడా ఉంటారని ఆ ముగ్గురు కలిససి చేసే పోరాట దృశ్యాలు సినీ అభిమానులను బాగా ఆకట్టుకుంటాయని తెలిపారు.

# వాళ్లకు అసలు బుర్ర పనిచేస్తోందా? హీరోయిన మృణాల్ ఠాకూర్



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా మార్ఫింగ్ వీడియోపై ఒరిజినల్ వీడియోలో ఉన్న జరా పటేల్ స్పందించారు. జరిగిన దానికి చింతిస్తునట్లు చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె ఓ పోస్ట్ చేశారు. జరా పటేల్ బ్రిటిష్ ఇండియన్ ఇన్ స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయెన్సర్. రష్మిక ఇష్యూ గురించి ఆమె ఏమన్నారంటే.. "డీప్ ఫేక్ వీడియో టెక్నాలజీతో నా శరీరానికి ప్రముఖ నటి ముఖాన్ని జోడించగా వైరల్ అయిన వీడియో నా దృష్టికి వచ్చింది. ఈ విషయంలో నేను చాలా చింతిస్తున్నా. ఇందులో నా ప్రమేయం ఏ మాత్రమూ లేదు. ఈ పరిస్థితి చూస్తుంటే మహిళలు, చిన్నారుల భవిష్యత్ ఏమవుతుందోనని ఆందోళనగా ఉంది.

సోషల్ మీడియా వేదికగా ఏది పంచుకోవాలన్నా భయంగా ఉంది. దయచేసి ఇలాంటి వాటిని ఎంకరేజ్ చేయవద్దు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి దాని విషయంలో నిజ నిర్ధారణ ఎంతో అవసరం. మనం ఇంటర్‌నెట్‌లో చూసేది ఏదీ నిజం కాదు" అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో జరా పటేల్ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ కూడా వైరల్ అవుతోంది.ఇదే ఘటనపై హీరోయిన మృణాల్ ఠాకూర్ కూడా స్పందించారు. 'ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వాళ్లను చూస్తుంటే సిగ్గుగా ఉంది. వాళ్లకు అసలు బుర్ర పనిచేస్తోందా? ఈ ఘటనను ప్రతిఘటిస్తూ గొంతెత్తిన రష్మికకు కృతజ్ఞతలు. మాట్లాడకుండా మౌనంగా ఉంటే ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. చాలా మంది మౌనంగా ఉండిపోతారు. రోజూ ఇంటర్నెట్‌లో కొన్ని వందల మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా హీరోయినలకు సంబంధించి వారి శరీర భాగాలను జూమ్ చేసి మరీ వీడియోలు తయారు చేస్తున్నారు. అసలీ సమాజం ఎటు పోతుంది? మేమంతా వృత్తిరీత్యా నటులమే కావచ్చు కానీ, మేము కూడా మనుషులమే కదా! మౌనంగా ఉండటానికి ఇది సమయం కాదు" అని మృణాల్ ఆగ్రహించింది.

అయితే ఈ చర్యను ఖండిస్తూ ఇప్పటికే కేంద్ర ఐటీశాఖ నుంచి అమితాబ్, నాగచైతన్య, చిన్మయి వరకూ రష్మికకు మద్దతుగా నిలిచారు. నిందితులను శిక్షించాలని కోరారు.

# అతడి మరణం తట్టుకోలేకపోయా

## యాంకర్, నటి ఝాన్సీ



ప్రముఖ యాంకర్, నటి ఝాన్సీ అందరికీ పరిచయస్తురాలు. ఆమె టీవీ వ్యాఖ్యాతగా, చాలా తెలుగు చిత్రాల్లో నటించి తన ప్రతిభ చాటుకున్నారు. అలాగే సామజిక సమస్యల మీద కూడా తనదైన రీతిలో స్పందిస్తూ వుంటారు. ముఖ్యంగా ఆడవాళ్ళ మీద జరిగే ఎటువంటి దాడి అయినా ఆమె ఖండిస్తూ వుంటారు. అటువంటి ఝాన్సీ ఇప్పుడు చాలా ఆవేదనకు గురయ్యారు. తన తమ్ముడు లాంటి శ్రీను, తన వ్యక్తిగత కార్యదర్శి కూడా అయిన అతను ఈరోజు గుండెపోటు వచ్చి మరణించాడు. అందుకు ఝాన్సీ ఎంతో ఆవేదనతో అతని గురించి తన సాంఘీక మాధ్యమం అయిన ఇన్స్టాగ్రామ్ లో ఒక పోస్ట్ పెట్టారు. "శ్రీను, శ్రీనుబాబు అని నేను ముద్దుగా పిలుచుకునే నా ప్రధాన సపోర్ట్ సిస్టమ్. హెయిర్ స్టైలిస్ట్‌గా అతను నా దగ్గర చిన్నగా ప్రారంభించి, తరువాత నా వ్యక్తిగత కార్యదర్శిగా ఎదిగాడు. అంతే కాకుండా నా పనులన్నీ చూసుకోవటమే కాకుండా, చాలా సమర్థవంతంగా నిర్వహించేవాడు. అతను ఉంటే చాలు నాకు ఎంతో ఉపశమనం, అతనే నా బలం కూడాను. అతను చాలా సౌమ్యుడు, మంచివాడు, నిజాయితీపరుడు, అప్పుడప్పుడూ చమత్కారమైన హాస్యం కూడా మాట్లాడుతాడు. అతను నాకు అన్నిటికంటే ఎక్కువ, నాకు నా కుటుంబానికి అతను సొంత తమ్ముడుగా భావిస్తూ వుంటాను. 35 సంవత్సరాల వయస్సులో, కార్డియాక్ అరెస్టు తో ఈ రోజు ఈ లోకాన్ని విడిచిపెట్టాడు," అని ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టారు ఝాన్సీ. నేను అతని మరణాన్ని తట్టుకోలేకపోతున్నాను, నా గుండె బద్దలైంది అంటూ జీవితం నీటి బుడగలాంటిది అని వ్యాఖ్యానించారు ఝాన్సీ.

# రెబల్ స్టార్‌గా ఆయుగా

## చాలా రోజుల తరువాత హైదరాబాదుకు ప్రభాస్



రెబల్ స్టార్‌గా, డార్లింగ్‌గా అభిమానులు పిలుచుకునే ప్రభాస్ చాలా రోజుల తరువాత హైదరాబాదులో అడుగు పెట్టారు. ప్రభాస్ నటించిన 'సలార్' సినిమా డిసెంబర్ 22న విడుదలకి సిద్ధంగా వుంది. ప్రశాంత్ నీల్ దీనికి దర్శకుడు. ఈ సినిమా అనేకసార్లు వాయిదా పది చివరికి డిసెంబర్ 22 తేదీ ఖరారు చేశారు. అయితే గత కొన్ని రోజుల నుండి ఈ తేదీకి కూడా ఈ సినిమా విడుదల కాదు, మళ్ళీ వాయిదా పడే అవకాశాలు వున్నాయి అని సాంఘీక మాధ్యమంలో వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభాస్ హైదరాబాదు రావటంతో ఈ వార్తలకు చెక్ పెట్టినట్టు అయింది. ఈ సినిమా అనుకున్నట్టుగానే డిసెంబర్ 22 న విడుదల సిద్ధం అవుతోందని ప్రభాస్ రాకతో తెలియపర్చినట్టు అయింది. 22 ఈ సినిమాలో ఇంకా రెండు పాటలు చిత్రీకరించాల్సి ఉందని, ఆ రెండు పాటలు రామోజీ ఫిలిం సిటీ లో త్వరలో చిత్రీకరిస్తారని తెలుస్తోంది. ప్రభాస్ కాలుకి సర్జరీ అయిందని, అందుకనే అతని చాలా కాలం ఇటలీలో విశ్రాంతి తీసుకొని ఇప్పుడు హైదరాబాదులో అడుగు పెట్టారు అని తెలుస్తోంది. ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలప్పుడే షా రుఖ్ ఖాన్ 'డంకి' చఆబీనినెతిసినిమా కూడా విడుదలవుతోంది. ఇలా ఇద్దరి అగ్ర నటుల సినిమాలు ఒకే రోజు విడుదలవడం కొంచెం ఆసక్తికరంగా వుంది. ఎందుకంటే 'సలార్' అన్ని భాషల్లో విడుదలవుతోంది, అలాగే 'డంకి' కూడా. 'సలార్' లో శృతి హాసన్ కథానాయిక, మలయాళం నటుడు పృథ్విరాజ్ సుకుమారన్, జగపతి బాబు, శ్రీయ రెడ్డి మున్నగు నటులు వున్నారు.

## సనత్‌నగర్ తలరాతను మార్చే
# తలసానికే మరోసారి పట్టం

**- అధికార పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న తలసాని - మరోసారి నగరం నుంచి గెలవనున్న శ్రీనివాస్ యాదవ్**

**- అంతర్గత కుమ్ములాటలు, క్యాడర్ లేమీతో కాంగ్రెస్ సతమతం**

(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో )







హైదరాబాద్ మహానగర పరిధిలోని సనత్ నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ అభ్యర్థిగా, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బరిలోకి దిగనున్నారు. అయితే ఆ నియోజకవర్గంలో ప్రతిపక్షం కాంగ్రెస్ కనీస పోటీ ఇచ్చే అవకాశం తక్కువగానే కనిపిస్తోంది.

### జోడు ఎడ్లుగా సంక్షేమం, అభివృద్ధి..

మంత్రిగా హైదరాబాద్ నగరంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తన కోసం సొంత ప్రచారం కూడా చేసుకోకుకున్నా నియోజకవర్గ ప్రజలు తమ నేతగా తననే గెలిపించుకుంటారన్న ధీమాలో ఉండటం గమనార్హం. అయితే మంత్రిగా ఇతర నియోజకవర్గాల్లో మంత్రి తలసాని హోరెత్తిస్తున్నారు.

### హైదరాబాద్ సిటీకే పెద్దదిక్కు..

ఈ సందర్భంగానే నేడు బుధవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలో అక్కడి అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ దాఖలు చేయగా, తలసాని వెంట రావడం గమనార్హం. మరోవైపు అంబర్ పేటలో అక్కడి అభ్యర్థి కాలేరు వెంకటేశ్ తరపున నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను, బస్తీలను సందర్శిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

### గులాబీకి ఎదురులేని నియోజకవర్గంగా సనత్ నగర్..

సనత్‌నగర్ నియోజకవర్గంలో గులాబీ పార్టీకి ఎదురులేకుండా పోయింది. ఓ వైపు సంక్షేమ పథకాలు షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్, హెల్త్ స్కీములు, సీఎంఆర్ఎఫ్ ఫండ్స్, రెండు పడకల గదులు, గృహలక్ష్మి లాంటి పథకాలతో మంత్రి తలసానికి విశేష ఆదరణ దక్కింది. మరోవైపు నగరం నలుమూలలా స్కై వేలు, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్, కుల సంఘాలకు స్థలాలు, భవనాలు లాంటి కార్యక్రమాలతో తలసానికి నియోజకవర్గ ప్రజలు అండగా ఉంటామని అంటున్నారు. దీంతో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతై, డిపాజిట్లు కూడా రాని పరిస్థితిని ఎదుర్కోనున్నారని నియోజకవర్గంలో చర్చ సాగడం కొసమెరుపు.

## టీఎస్ఆర్టీసీ వారి
# బలవంతపు స్నాక్స్

**- ఇష్టం లేకున్నా తీసుకోవాలంటున్న ఆర్టీసీ**

**- అసంతృప్తితో ప్రయాణిస్తున్న ప్రయాణికులు**

**- టిక్కెట్ రేటులో అదనంగా రూ.40 వసూల్**

**- స్నాక్స్‌ను ఛాయిస్ గా మార్చాలంటున్న ప్రయాణికులు**







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నుంచి విజయవాడకు టీఎస్ఆర్టీసీ ఏసీ బస్సులో వెళ్తున్న ఓ ప్రయాణికుడు టిక్కెట్ తీసుకునేందుకు డ్రైవర్ కు డబ్బులిచ్చాడు. మరో రూ.40 అదనంగా ఇవ్వాలని పట్టుబట్టారు. ఎందుకు అని ప్రయాణికుడు ఆరా తీయగా, స్నాక్స్ కోసం అని సిబ్బంది నుంచి బదులు వచ్చింది. దీంతో కంగుతున్న ప్రయాణికుడు తనకు స్నాక్స్ వద్దని, టిక్కెట్ మాత్రమే కావాలన్నాడు. స్పందించిన డ్రైవర్ సిబ్బంది, అలా కుదరదని, స్నాక్స్ తో పాటే టిక్కెట్ వస్తుందన్నారు. దీంతో ప్యాసెంజర్ అసంతృప్తికి గురయ్యాడు. తనకు ఇష్టం లేకున్నా బలవంతంగా స్నాక్స్ అంటగట్టారని వాపోతున్నారు.

### పెద్ద బస్సుల్లో ఇదే తంట..

ఇలా రోజుకు పదుల సంఖ్యలో ఆర్టీసీ బస్సులోని ఏసీ, గరుడ, గరుడ ప్లస్ లాంటి పెద్ద సర్వీస్ బస్సులో ఇదే తంట. ఇదే సమయంలో బస్సులో ఆర్టీసీ సరఫరా చేసే వాటర్ బాటిల్స్ లో నీరు బిసిలరీ, కిన్లే, టాటా ప్లస్ లాంటి బ్రాండెడ్ ఉత్పత్తుల మాదిరిగా నాణ్యంగా ఉండట్లేదని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఆర్టీసీ వారిచ్చే జీవా వాటర్ బాటిల్ లో నీటి నాణ్యతను పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. మరోవైపు స్నాక్స్ మాత్రం ఆప్షనల్ గా మార్చాలని ప్యాసింజర్స్ పెద్ద ఎత్తున డిమాండ్లు చేస్తున్నారు.

## ప్లాట్లు మింగిన వ్యక్తికి
# కాంగ్రెస్ పార్టీ బీఫామ్

**- మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఎవరికైనా తెలుసా.?**

**- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చిన బోడుప్పల్ భూ బాధితులు**

**- గతంలో పోలీస్ స్టేషన్లో నీపై ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో ఎన్ని కేసులు ఉన్నాయో ప్రజలందరికీ తెలుసు.?**

**- తోటకూర జంగయ్య యాదవ్ అనే నువ్వు వజ్రేష్ యాదవ్ గా పేరు మార్చిడి పై పలు అనుమానాలు**









## ప్లాట్లు మింగిన వ్యక్తికి బీఫామ్ ఇవ్వదు సార్






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కష్టపడి కొనుక్కున్న ప్లాట్లను అన్యాయంగా మింగి మాపై దౌర్జన్యం చేస్తున్న వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ నుంచి బీఫామ్ ఇవ్వద్దని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కోరారు బోడుప్పల్ జాగృతి కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు. కానీ బీఫామ్ ఇచ్చి మాకు అన్యాయం చేశారంట బాధితులు ఈ మేరకు మాట్లాడుతూ రేవంత్ రెడ్డిని కలిసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థిగా ఉన్న వ్యక్తి అన్యాయంగా ఫ్లాట్లను కబ్జా చేశారని బాధితులు రేవంత్ రెడ్డికి వినతిపత్రం ద్వారా విన్నవించా రు.

సమస్యను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో గతంలో గాంధీభవన్ ముందు కూడా నిరసన వ్యక్తం చేశామని, కానీ ఏమాత్రం న్యాయం జరగడం లేదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేస్తున్న అకృత్యాలను అడ్డుకట్ట వేసి తమకు న్యాయం చేయాలని కోరారు.






Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588